జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 11 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 283 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ప్రపంచ జనాభా దినోత్సవం, సూర్యోదయం: 5:33 । సూర్యాస్తమయం: 6:32 చంద్రోదయం: 2:59 । చంద్రాస్తమయం: 3:29 , తిథి: బహుళ ద్వాదశి రా. 11:24 వరకు, తదుపరి త్రయోదశి నక్షత్రం: కృత్తిక ఉ. 8:40 వరకు, తదుపరి రోహిణి, యోగం: గండ రా. 11:06 వరకు, తదుపరి వృద్ధి కరణం: కౌలవ మ. 12:35 వరకు, తదుపరి తైతుల రా. 11:24 వరకు, తదుపరి గరజి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నగరమంతటా సమానంగా తాగునీటి సరఫరా

**హైదరాబాద్:**
గ్రేటర్ పరిధిలో నీటి సరఫరాలో సమతుల్యత దిశగా జలమండలి ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుడుతోంది. జలమండలి పరిధిలో కొన్ని ప్రాంతాలకు నిత్యం నీటి సరఫరా అవుతుండగా మరికొన్ని ప్రాంతాల్లో రెండు రోజులకోసారి, విలీనమైన, శివారు ప్రాంతాల్లో మూడు, నాలుగు రోజులకోసారి సరఫరా అవుతోంది. ఈ నేపథ్యంలో అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి సరఫరా చేసే అంశంపై దృష్టి సారిస్తోంది. ప్రాంతాలవారీగా ప్రధాన నీటి వనరు, రిజర్వాయర్లు, సరఫరా విధానాన్ని పక్కాగా రూపొందిస్తున్నారు. దీని ఆధారంగా ఎక్కువ సమయం లేదా నిత్యం నీరు సరఫరా అయ్యే ప్రాంతాలను గుర్తిస్తున్నారు. ఈ పరిస్థితి కోర్ హైదరాబాద్‌లోనే ఉండటంతో కారణాలను పరిశీలిస్తున్నారు. వాటిని పరిగణనలోకి రిజర్వాయర్ల వారీగా నీటి లభ్యత, ఆ పరిధిలో డిమాండ్, సరఫరా పరిమాణం, సరఫరా వేళలను సమీక్షిస్తున్నారు. రిజర్వాయర్ యూనిట్‌గా చేపట్టే ఈ కార్యాచరణతో అన్ని ప్రాంతాలకు సమానంగా నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని జలమండలి ఉన్నతాధికారులు వివరించారు. భూగర్భజలాలు అడుగంటి, నీటిసరఫరా సమస్యల నేపథ్యంలో నగరంలో పలు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జులై మొదటివారంలో కూడా ట్యాంకర్లకు డిమాండ్ కొనసాగుతుండటంతో నీటి సరఫరా సమస్యలను జలమండలి పరిగణనలోకి తీసుకుంది. జలమండలి ఎండీ కె.అశోక్‌రెడ్డి ఇటీవల నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఈ అంశంపై చర్చించి అన్ని ప్రాంతాలకు సమానంగా నీటిని సరఫరా చేసే అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. నీటి పైపులైన్ నెట్‌వర్క్ సమస్య ఉండటంతో సమానంగా సరఫరాకు అవకాశం లేకుండా పోయిందని, విలీన ప్రాంతాల్లో నెట్‌వర్క్ సరిగా లేకపోవడం ప్రధాన అవరోధంగా ఉందని అధికారులు వివరించినట్లు తెలిసింది.



# మల్లికార్జున నగర్‌లో సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించిన ఎంఎంసీ కమిషనర్




పరిశుభ్రత, పచ్చదనం, అక్రమ నిర్మాణాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం కాలనీలో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలి సి డడి వ్యర్థాలను అధీకృత రామ్‌కీ సంస్థ ద్వారానే తరలించాలి ఖాళీ స్థలాల పరిశుభ్రతపై యజమానుల బాధ్యతను నిర్ధారించాలి ప్లాంటర్ బాక్స్‌ల నిర్వహణతో పచ్చదనాన్ని పెంపొందించాలి నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, డిప్యూటీ కమిషనర్, ఈఈ, డీఈ, ఏఈ, రామ్‌కీ సంస్థ ప్రతినిధులతో కలిసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు.

# ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ సమస్యలపై వినతి పత్రం



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిలకనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నాచారం ఇండస్ట్రియల్ ప్రాంత ట్రాఫిక్ సమస్యపై అధికారులకు వినతిపత్రం, నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలోని రోడ్ నెం. 13 లో గేటు మూసివేయడంతో చిలకనగర్ చౌరస్తాలో గత కొంతకాలంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఈ రహదారి ని వినియోగించే వేలాది మంది ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, నాచారం ఇండస్ట్రియల్ ప్రాంతంలోని వివిధ కంపెనీల్లో విధులు నిర్వహించే కార్మికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రతి రోజు ఒకటి నుంచి రెండు గంటల వరకు విలువైన సమయం వృథా అవుతుండటంతో పాటు ప్రజల దైనందిన జీవితంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ ప్రజా సమస్యను దృష్టిలో ఉంచుకుని, చిలకనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నాచారం

# మూడు జోన్లలో ఫుట్‌పాత్ అక్రమణాల తొలగింపు







మూడు జోన్లలో వాక్ ఫ్రీ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. పాదచారులకు సురక్షితమైన, నిరంతరాయమైన నడక మార్గాలను అందించాలనే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నేడు మూడు జోన్లలో ఒకేసారి వాక్ ఫ్రీ -- ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. జోనల్ కమిషనర్లు, సర్కిల్ అధికారులు, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించి, పాదచారులకు సురక్షితమైన నడక మార్గాలను పునరుద్ధరించారు. శేరిలింగంపల్లి జోన్ 5 రహదారి విభాగాలు 9.86 కి.మీ. 193 ఆక్రమణలు తొలగింపు. కూకట్‌పల్లి జోన్ 3 రహదారి విభాగాలు 3.50 కి.మీ. 89 ఆక్రమణలు తొలగింపు. కుత్బుల్లాపూర్ జోన్ 7 రహదారి విభాగాలు 8.92 కి.మీ. 206 ఆక్రమణలు తొలగింపు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు






**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పెంజర్ల లో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంపు ఏర్పాటు**

**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి)** ఉచిత వైద్య శిబిరాల నిర్వహణతో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మేలు జరుగుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ..కాలంలో గుండె జబ్బులు విపరీతంగా పెరిగాయని, హార్ట్ స్ట్రోక్ తో అనేకమంది ప్రాణాలు కోల్పో తున్నారని న్నారు. ఇటీవల గుం డెపోటు గురైన వెంటనే సీపీఆర్ ను చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య శిబిరంలో భాగంగా 300 మందికి బిఎంటి, షుగర్,బిపి,ఈసీజీ,వంటి పరీక్షలను ఉచితంగా చేశారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కదం కదం తొక్కుతూ.. ఐక్యమత్యంతో ముందుకు వెళ్తూ

తాండలల్లో కదిలిన ఉద్యమ దండు

పచ్చని పంట పొలాలు పండే పొలాల్లో చెత్తబుట్టలు వద్దు

ప్రజల ప్రాణాల కంటే మాకు ఏది గొప్పది కాదు

డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ.

వై ఎం తాండ, పులిచెర్లకుంట తండాలలో భారీ ర్యాలీ.





**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి)** పచ్చని పంట పొలాలు పండే పొలాల్లో చెత్తబుట్టలు వద్దు అని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ధ్వజమెత్తారు. సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ శు క్రవారం ఆయన వైయం తండా,పులిచెర్లకుంట తండాలలో పర్యటించారు. మహిళలు యువకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి డంపింగ్ యార్డ్ వల్ల జరిగే అనర్థాలు, నష్టం గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని అందుకు ఊరు, వాడ, తాండాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించమంటే డంపింగ్ యార్డ్ ను మా నెత్తిన గుదిబండగా మోపుతున్నారని వాపోయారు. రాజకీయాలు చేయడానికి మేము రాలేదని డంపింగ్ యార్డ్ వాళ్ళ జరిగే నష్టాలు మాత్రమే చెప్పేందుకు వచ్చామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు డంపింగ్ యార్డ్ రాదు రానివ్వమని చెప్తున్నారని వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. జీవో నెంబర్ 641 ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే విడుదల చేసిందని చెప్పారు. మనమంతా మేల్కొని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించాల్సింది పోయి కనీసం వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న మాకు మద్దతు తెలుపకుండా ఇంట్లో కూర్చుని మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు వడ్డే బాలయ్య,వైయం తాండ మాజీ సర్పంచ్ అరుణ రమేష్ నాయక్, నరేందర్ రెడ్డి,ఎస్ బి పల్లి ఉప సర్పంచ్ సున్నాల గణేష్,బాబు రాజ్,శంకర్ నాయక్,రాందాస్ నాయక్,గోపాల్ నాయక్,బిచ్చా నాయక్,సంతోష్ నాయక్, భాస్కర్ నాయక్,జ్యోతి నాయక్, కుమ్మరిగూడెం పాండు,వడ్డే మల్లేష్,వడ్డే మహేష్,మన్నే లక్ష్మయ్య,జామకాయల కృష్ణయ్య,దండు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ లో ఉద్రిక్త వాతావరణం








**జవహర్ నగర్ బయలుదేరిన మహిళలను అడ్డుకున్న పోలీసులు**

**జవహర్ నగర్ కు బయలుదేరిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,వడ్డే బాలయ్య ను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్న కొత్తూరు పోలీసులు**

**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు స్వచ్ఛందంగా వెళుతున్న భారతి జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,వడ్డే బాలయ్య, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,శ్రీధర్, తదితర మహిళలను, అడ్డుకున్న రంగారెడ్డి జిల్లా కొత్తూరు పోలీసులు. మహిళలకు మద్దతుగా నిలిచిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డే బాలయ్య, మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,శ్రీధర్ ను పోలీ సులు అదుపు లోకి తీసుకుని కొత్తూరు పోలీస్ స్టేషన్కు తరలిం చారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆందోళనకారులకు మధ్య వాగ్వి వాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో సదరు ప్రాంతంలో ఉద్రి క్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ముందస్తు చర్యగా తదితరులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

## అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న 33 మందిపై కేసు నమోదు షీ టీం







**శేరిలింగంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ షీ టీమ్‌లు 114 మాయోపాయాల ఆపరేషన్లు నిర్వహించి, బహిరంగ ప్రదేశాలలో అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న 33 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి. 34 చిన్న కేసులపై కేసులు నమోదు చేసి, మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చాయి. షీ టీమ్‌లకు వివిధ మార్గాల ద్వారా మహిళా బాధితుల నుండి 13 ఫిర్యాదులు కూడా అందాయి. సైబరాబాద్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, ఆపరేషన్ ముస్కాన్'లో భాగంగా, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 30 జేజే చట్టం కేసులు మరియు బాల కార్మిక కేసులను నమోదు చేసి, 146 మంది పిల్లలను, అంటే 144 మంది బాలురు మరియు 02 మంది బాలికలను విజయవంతంగా రక్షించింది. భార్యాభర్తల కుటుంబ వివాదాలలో చిక్కుకున్న 21 కుటుంబాలను ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడీఈడబ్ల్యూ సెంటర్లలో తిరిగి కలిపేందుకు ప్రయత్నాలు జరిగాయి. నివారణ,అవగాహన చర్యలలో భాగంగా,ఏహెచ్‌టియు, షీ బృందాలు సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్య క్రమాలను నిర్వహించాయి. ఈ కార్యక్రమాలలో సుమారు 4516 మంది పాల్గొన్నారు. వారికి మానవ అక్రమ రవాణా మరియు (బాలల అక్రమ రవాణా), ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు,బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత, వెంటపడటం (స్టాకింగ్), భిక్షాటన,సైబర్ బుల్లింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై, మహిళా హెల్ప్‌లైన్ 181, బాలల హెల్ప్‌లైన్ 1098, డయల్ 100 (ప్రాముఖ్యత, క్రైమ్స్ 1930,ఇతర విషయాలపై అవగాహన కల్పించబడింది.

## నిరుపేద వధువు వివాహానికి రూ.20 వేల ఆర్థిక సాయం

-గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్



**హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు సంఘం ప్రతినిధులు శుక్రవారం నగరంలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఫౌండేషన్ అధ్యక్షుడు తోకల శంకర్ గంగపుత్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ సారంగాపురం మండలం రేచపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువు వివాహానికి రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేశాసినట్లు చెప్పారు. అలాగే ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామంలో జరుగుతున్న గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రూ. 5,116 విరాళాన్ని అందించినట్లు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల లచ్చయ్య, తోకల నరసయ్య, జుంబర్తి రాజ నరసయ్య, రేచపల్లి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు జుంబర్తి నరసయ్య, ఉపాధ్యక్షుడు బింగి రాజాం, ప్రధాన కార్యదర్శి పాకాల గంగాధర్, దొంతాపూర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పందిరి సుధాకర్, ఉపాధ్యక్షుడు కొంఢ్ర రాజన్న, ప్రధాన కార్యదర్శి మాటూరి నర్సయ్యతో పాటు గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రీఫా-ఎ-ఆమ్ హైస్కూల్ నూతన భవనం ప్రారంభం




**హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** హరిబోలిలోని రిఫా-ఏ-ఆమ్ హై స్కూల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నూతనంగా నిర్మించిన భవనాన్ని తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 1895లో స్థాపితమైన ఈ పాఠశాల 131 ఏళ్ల చరిత్ర కలిగిందని, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టేందుకు కృషి చేసిన కరస్పాండెంట్, కార్యదర్శి ఎస్.పుల్లారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, రాజిరెడ్డి తదితరులు పుల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.నరేందర్ యాదవ్, డా.ఆర్.వి.రామారావు, కే.నీరజ, ఎం.విద్యావతి, జి.వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎల్ఎఫ్ ప్రాంతంలో ఆక్రమణల తొలగింపు డ్రైవ్

జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్




**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి):** డిఎల్ఎఫ్ ప్రాంతంలో ప్రజలకు సంబంధించిన ఖాళీ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు మరియు పాదచారులకు, వాహనదారులకు సజావుగా రాకపోకలు ఉండేందుకు ఆక్రమణల తొలగింపు డ్రైవ్ నిర్వహించబడింది. రోడ్లు ఫుట్‌పాత్‌లపై అక్రమంగా నిర్మించిన కట్టడాలు మరియు అడ్డంకులను తొలగించడం ద్వారా ప్రజల సౌకర్యం మెరుగుపరచబడింది. పరిశుభ్రమైన,సురక్షితమైన మరియు అడ్డంకులు లేని ప్రజా ప్రదేశాలను నిర్వహించడానికి, పౌర నిబంధనలకు కట్టుబడి ఉండేందుకు మా నిబద్ధతను ఈ డ్రైవ్ మరోసారి తెలియజేస్తుంది. ప్రజా స్థలాలు అందరివీ వాటిని ఆక్రమణలు లేకుండా ఉంచడానికి కలిసి పని చేద్దాం.

## విస్కాస్ 'ఇండియన్ ఫిష్ రేంజ్' క్యాట్ ఫుడ్ విడుదల




**హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** పిల్లుల ఆహార బ్రాండ్ విస్కాస్ భారతీయ అభిరుచులకు అనుగుణంగా రోహు, కట్ల చేపల రుచులతో రూపొందించిన 'ఇండియన్ ఫిష్ రేంజ్' క్యాట్ ఫుడ్‌ను విడుదల చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్స్ పెట్ న్యూట్రిషన్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అయేషా హుడా, 22 ఫీట్ ఎగ్జిక్యూటివ్ క్రియేటివ్ డైరెక్టర్ శ్యామ్ నాయర్ తోకలసి వారు మాట్లాడుతూ ఓంనికామ్ అడ్వర్టిసింగ్ ఇండియాకు చెందిన 22ఫీట్ రూపొందించిన ఈ ఉత్పత్తి ప్రచారానికి బాలీవుడ్ నటి మృనాల్ ఠాకూర్ బ్రాండ్ అంబాసడర్‌గా వ్యవహరించారని తెలిపారు. ముంబై, కోల్‌కతాల్లో 'క్యాచ్ ఆఫ్ ది ఇయర్' పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భారత్‌లో పెట్ పేరెంట్స్‌కు సంపూర్ణ పోషకాహారం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# విద్యాసంస్థల బంద్ సక్సెస్







- విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం
- పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్

**చేవెళ్ల, జూలై 10 (ప్రజా జ్యోతి):** విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. బంద్‌లో భాగంగా పాఠశాలలు, కళాశాలల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి మణి గౌడ్, పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు న్యాలట అశోక్, అనిల్, అశోక్, శివప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్ గౌడ్, దశరథ్, బన్నీ, ఫయాజ్, ఫరీద్, వరుణ్, వినయ్, రమేష్, కార్తీక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాని కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీగణేష్





రెజిమెంటల్ బజార్‌లో ఇందిరమ్మ క్యాంటీన్ అల్పాహార కార్యక్రమం ప్రారంభం

**బోయిన్ పల్లి, జూలై 10 (ప్రజా జ్యోతి):** పేదలు, మధ్యతరగతి ప్రజలు, కార్మికులకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ నారాయణన్ శ్రీగణేష్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ క్యాంటీన్ల అల్పాహార కార్యక్రమాన్ని శుక్రవారం రెజిమెంటల్ బజార్‌లోని మదర్ థెరిసా విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి ప్రజలు, రోజువారీ కూలీలు, కార్మికులు కేవలం రూ.5కే నాణ్య మైన, పరిశు భ్రమైన, రుచికరమైన అల్పాహారం పొందేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చడం, ఆహార భద్రత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మదర్ థెరిసా చూపిన సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన అన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఇందిరమ్మ క్యాంటీన్లను రాష్ట్రవ్యాప్తంగా విస్తరి స్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వి ని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు.

# బోయిన్‌పల్లిలో మరో 7 చెట్ల శాస్త్రీయ మార్పిడి





.ట్రాఫిక్ సౌలభ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం
.మార్పిడి చేసిన చెట్ల సంఖ్య 41కు చేరిక

**బోయిన్ పల్లి, జూలై 10 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి జంక్షన్‌లో ట్రాఫిక్ సౌలభ్యాన్ని పెంపొందిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మరో ఏడు భారీ చెట్లను శాస్త్రీయ పద్ధతిలో విజయవంతంగా మార్పిడి చేశారు. దీంతో త్రిముల్గెర్రీ ట్రాఫిక్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు శాస్త్రీయంగా మార్పిడి చేసిన చెట్ల సంఖ్య 41కు చేరింది. బోయిన్‌పల్లి ఆర్మీ గేట్ ఎదురుగా, బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్స్ నుంచి పోస్టాఫీస్ మీదుగా సేఫ్ ఎక్స్‌ప్రెస్ వైపు వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్న ఏడు చెట్లను గుర్తించిన అధికారులు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ), ఆర్మీ అధికారులతో సమన్వయం చేసి ప్రత్యేక చర్యలు చేపట్టారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాలు, ట్రాఫిక్--1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ పర్యవేక్షణలో, అన్ని శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని చెట్లను ఆర్మీ ప్రాంగణంలోకి శాస్త్రీయ విధానంలో విజయవంతంగా మార్పిడి చేశారు. మార్పిడి ప్రక్రియలో చెట్లకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, వాటి పెరుగుదలకు అనుకూలంగా అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఒకవైపు బోయిన్‌పల్లి ఎక్స్‌రోడ్స్ నుంచి సేఫ్ ఎక్స్‌ప్రెస్ వరకు ట్రాఫిక్ మరింత సులభతరం కాగా, మరోవైపు నగర హరిత వాతావరణ పరిరక్షణకు కూడా దోహదపడిందన్నారు. ఈ సందర్భంగా పర్యావరణహిత కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో సహకరించిన హెచ్‌ఎండీఏ, ఆర్మీ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బందికి త్రిముల్గెర్రీ ట్రాఫిక్ డివిజన్ సహాయ పోలీసు కమిషనర్ జి. శంకర్ రాజు

# వడ్డేపల్లి నర్సింగ్ రావు ఆశయసాధనే నిజమైన నివాళి.. వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్ పల్లి, జూలై 10 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భూ ఖనిజాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి లోని పలు ప్రాంతాలలో వారి అభిమానుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అభిమానులతో కలిసి జయంతి వేడుకలను నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వ రరావు మాట్లాడుతూ వడ్డేపల్లి నర్సింగ్ రావు ప్రజాసేవను జీవిత ధ్యేయంగా భావించి నిరంతరం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత నాయకుడు. పదవిని ప్రజాసేవకు సాధనంగా ఉప యోగించుకొని, నిరాడంబర జీవనం, నిబద్ధత, నిజాయితీతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. వారి ఆదర్శాలు, విలువలు, సేవా స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయి. వారి ఆశయ సాధనే వారికి మనం అర్పించే నిజమైన నివాళి. సమాజాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం వారు చూపిన బాటలో నడుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని" అన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీ




పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వడ్డేపల్లి నర్సింగ్ రావు కి ఘన నివాళులు అర్పించారు.

# సిఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**మేడ్చల్, జూలై 10 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ జిల్లా కండ్లకోయ లోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ లో 2026 విద్యా సంవత్సరానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ప్రత్యేక అతిథులుగా సి.ఎస్.ఎస్.రావ్, రఘు కులకర్ణి, జితేందర్ సింగ్ లు హాజరై పట్టభద్రులకు డిగ్రీ ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం సీఎంఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2026 సంవత్సరం గాను 900 వందల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్నారన్నారని. 25వ సంవత్సరంలోకి జవీ= విద్యా సంస్థలు అడుగుపె డుతున్నా యన్నారు. వచ్చే సంవత్సరం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన ఇంజనీర్‌గా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. గ్రాడ్యుయేషన్ కొత్త జీవితానికి నాంది అని, ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అభినవ్ రెడ్డి, సెక్రటరీ వసంత లత, డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజిరెడ్డి, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాప కులు పాల్గొన్నారు.

# మహిళా పాలిటెక్నిక్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతి




**బోయిన్ పల్లి,జూలై 10.(ప్రజా జ్యోతి)** ఈస్ట్ మారేడుపల్లిలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఎదుర్కొంటున్న హాస్టల్ వసతి, అధ్యాపకుల కొరత సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ స్థానిక కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ నారాయణన్ శ్రీగణేష్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాలలో మొత్తం 1050 మంది విద్యార్థినులు చదువుకుంటుండగా, కేవలం 120 మందికి మాత్రమే తాత్కాలిక హాస్టల్ వసతి ఉందని తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థినులు హాస్టల్ సదుపాయం లేక, ప్రైవేట్ ఖర్చులు భరించలేక వచ్చిన సీట్లను వదులుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కాలేజీకి సొంత కిచెన్, డైనింగ్ హాల్ కూడా లేవన్నారు. మరోవైపు, ఎంతో డిమాండ్ ఉన్న 'హోమ్ సైన్స్' విభాగంలో మూడు సంవత్సరాల విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి కేవలం ఇద్దరే అధ్యాపకులు ఉన్నారని, కనీసం నలుగురు గెస్ట్ ఫ్యాకల్టీలను కేటాయించాలని కోరారు. విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, తాత్కాలికంగా సమీపంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వసతి కల్పించాలని, కాలేజీ సొంత హాస్టల్ భవన నిర్మాణాన్ని వేగవంతం చేసేలా చూడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ , ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

--శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి
సాతంరాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించినబి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని శంషా బాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హై దరాబాద్ శంషాబాద్ డివిజన్ సాతం రాయ్ లో గురు వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాన్ని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించి,భరోసా ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాతంరాయ్ లో జాతీయ రహదారిని నిత్యం ఎంతోమంది దాటుతూ ఉంటారని ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఈ రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరు మృతికి కారణమైం దన్నారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు గతంలో ఎన్నో జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పో యారని ప్రభుత్వం అయినా పట్టించుకోలేదు అన్నారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వెంటనే స్పందించి మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. నేషనల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు దాటేందుకు ఫుటోవర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రాహుల్, జనార్ధన్, నాయకులు వెంకటరెడ్డి, రాజేందర్, పరమేశ్వరి, బీసీ అధ్యక్షులు అర్జున్, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి, యూత్ అధ్యక్షులు టిల్లు, ఉపాధ్యక్షులు పంమేష్, హరి గౌడ్, యాదగిరి, గుంటి చరణ్, శ్రీకాంత్ యాదవ్, చందు, రాజు, వజిత్, బిక్ష పతి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఈడి ని కలిసిన పరమేశ్వర్ రెడ్డి





ప్రజా సమస్యలపై ఈ.డి,పంకజ ని కలిసి వినతి పత్రం

**ఉప్పల్,జూలై 11,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ డి తో ప్రధానంగా చర్చించిన సమస్యలు చిలకనగర్ మహిళా భవన్ బొడ్రాయి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్ లైన్ వెంటనే పునరుద్ధరించాలి. బీరప్ప గడ్డ డివిజన్ శ్రీనగర్ – వాటర్ పొల్యూషన్ సమస్య, కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు. ఉప్పల్ డివిజన్ శ్రీరమణ పురం ,మల్లికార్జున నగర్,అమృత కాలనీ లక్ష్మీనారాయణ కాలనీ,చర్చి కాలనీల లో తాగునీటి పైపు లైన్లు,కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి.

మల్లాపూర్ వార్డ్ ఓల్డ్ మల్లాపూర్ గ్రామం, బీరప్ప గడ్డ చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త యూజీడీ లైన్లు వేయడం.

1. ఓల్డ్ మల్లాపూర్ గ్రామం, బీరప్ప గడ్డ చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త తాగునీటి లైన్లు వేయడం.
2. ఓల్డ్ మల్లాపూర్ గ్రామం, రాజ కాలనీ లో గాంధీ విగ్రహం నుండి కృష్ణ యాదవ్ ఇంటి వరకు కొత్త యూజీడీ లైన్లు వేయడం.
3. మల్లాపూర్ గ్రామం, నరసింహ నగర్ కాలనీ, సాయి టవర్స్ వెనుక భాగం నుండి శ్రీనివాస్ క్లినిక్ లైన్ వరకు కొత్త యూజీడీ లైన్లు వేయడం.
4. మల్లాపూర్ గ్రామం, బి ఎన్ లత నుండి నరసింహ నగర్ కాలనీ వరకుకొత్త యూజీడీ లైన్లు వేయడం.

**కాలనీ వార్డ్**

5 ఎదీ కాలనీ వార్డ్, రాజీవ్ నగర్ ఎన్ ఎఫ్ సి గోడ పక్క లైన్లలో తాగునీటి పైప్ లైన్లు వేయడం.

1. హెచ్ బి కాలనీ వార్డ్, ఇంద్ర నగర్ కాలనీ లో చుట్టు పక్కల ప్రాంతాల్లో కొత్త యూజీడీ లైన్లు వేయడం.
2. హెచ్ బి కాలనీ వార్డ్, బక్షిగూడ కమ్యూనిటీ హాల్లి మరియు దాని పరిధిలోని అన్ని లైన్లలో కొత్త యూజీడీ లైన్లు వేయడం.
3. హెచ్ బి కాలనీ వార్డ్, మంగాపురం కాలనీ లో చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త యూజీడీ లైన్లు వేయడం.

**అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:**

"ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు నీళ్లు లేక, కలుషిత నీళ్లు తాగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి. టెండర్ పూర్తయిన చోట పనులు వేగవంతం చేయాలి" అని కోరారు. ఈ కార్యక్రమం కొలపక అంజయ్య,శ్రీనివాస్ ముదిరాజ్ ,రాజేందర్ లూకాస్, సత్తి రెడ్డి,అకిటి ఆగం రెడ్డి,రాజేష్ ముదిరాజ్, మంచాల రఘు, సల్ల ప్రభాకర్ రెడ్డి,జమీలా బేగం కాప్రా సాయి గౌడ్,నెమలి అనిల్, ఎస్ వి కిట్టు,బెల్లం శ్రీనివాస్,టిల్లు ముదిరాజ్, జానీ, సుధాకర్ డేవిడ్,ఆరోగ్యమ్మ,రోజ్ మేరీ సతీష్, కార్తీక్, సుమలత అలీమ్,జెమిని,నాగేశ్వర్ రావు వెంకట్ రెడ్డి,కాలనీ సభ్యులు పాల్గొన్నారు

# ఎట్టి పరిస్థితిలో సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ రానీయం

సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాటు వల్లే డంపింగ్ యార్డ్ సమస్య అఖిలపక్షం అంటూ గిల్లికజ్జాలు దేనికి మొగ్ర క్రాంతి రెడ్డి మాటలు హాస్యాస్పదం

గత భూసేకరణ లావాదేవీల గురించి కూడా చర్చిద్దాం చర్చించడానికి ఎంత మందితో వచ్చిన మేము సిద్ధం

మా ఎమ్మెల్యే పై మాకు పూర్తి నమ్మకం ఉంది మాటలతో పబ్బం గడపడం మా ఎమ్మెల్యేకు చేతకాదు

కష్టం అని తెలిస్తే చాలు ముందుండే నాయకుడు మా శంకరన్న

**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి)** ఎట్టి పరిస్థితిలో సిద్దాపూర్ కు డంపింగ్ యార్డ్ రాదు అని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే డంపింగ్ యార్డ్ సమస్య ఏర్పడిందని ఆయన అన్నారు.మా ఎమ్మెల్యే శంకరన్న తోనే సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేయనీయమని ఆయన అన్నారు.క్రాంతి రెడ్డి గారు మాటలు వింటుంటే హాస్యాస్పదంగా ఉంది...అయ్యా కాంత్ రెడ్డి గారు ఎక్కడో ఆఫీసులలో మీ బంగ్లాలలో కూర్చొని మాట్లాడటం కాదు.. ఏనాడైనా సిద్దాపూర్ ను సందర్శించి పరిసర ప్రజలకు ధైర్యాన్ని కల్పించరా. డంపింగ్ యార్డ్ వ్యతిరేక కార్యక్రమాలలో ఏనాడైనా పాల్గొన్నారా. ఎందుకయ్యా ప్రజల మధ్యల విద్వేషాలు రెచ్చగొడుతున్నవు. మేమంతా పార్టీలకతీతంగా ఉద్యమిస్తున్నాం చేతనైతే నీ తోడ్పాటును అందించు అంతేకానీ కలిసున్న ప్రజల మధ్య పార్టీల చిచ్చు పెట్టకు అని బాసు నాయక్ హెచ్చరించారు. మా ఎమ్మెల్యే మాటల మనిషి కాదు చేతల మనిషి అని ఆయన చెప్పారు.ఫోటోలకు ఫోజులు ఇచ్చే కొందరికి త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడని, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి పదేపదే తీసుకెళ్లి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న నాయకుడిపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు.ప్రజలకు అవసరమైన అబి,వృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో రాజకీయ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం బాధ్యతాయుతమైన నాయకులకు తగదని ఆయన హెచ్చరించారు.



# "ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దు... ఎస్ ఐ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జులై 10(ప్రజా జ్యోతి)** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు – డివిజన్ ద్వారకా నగర్ ఫేస్ 2 నిర్వహించిన "ఎస్ ఐ ఆర్ అవగాహన కార్యక్రమానికి" బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఏ, స్థానిక పౌరులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దని ఎస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) అనే కార్యక్రమం ప్రతి 20 ఏళ్లకు ఒకసారి జరిగే కార్యక్రమమని, కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో విడుదలవారీగా చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. వివిధ రాష్ట్రాల నుంచి ఎక్కడికి వచ్చి స్థిరపడ్డవారు అనేకమంది ఉన్నారు కనుక అధికారుల సూచనలకు తమ వివరాలను నమోదు చేయించుకుని ఓటు హక్కును పొందాలన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన తెచ్చుకోవాలని, ముఖ్యంగా బిఎల్ఓ, బిఎల్ఏ లు సమగ్ర అవగాహన పెంపొందించుకొని ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు జరగకుండా ప్రతి ఒక్క ఓటరుకు అవగాహన కల్పిస్తూ ఈ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో 2002 సంవత్సర జాబితాను ప్రామాణికంగా తీసుకుంటున్నారు కనుక



2002 సంవత్సరంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, మీ ఓటు హక్కు ఎక్కడ ఉంది అనేది పూర్తి వివరాలు బిఎల్ఓ, బిఎల్ఏ లకు తెలియజేయడం ద్వారా సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనలో అధికారులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో కూడా ఉండడం ఎంతో ఉపయోగకరమని, ఆన్లైన్లో కూడా ఉండడం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా ఎస్ఐఆర్ ను ఆన్లైన్ ప్రక్రియలో కూడా పూర్తి చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డీసీ వెంకట రాములు, డీఈ అనురాగ్ మహాదేవ్, సూపరిండెంట్ బాలకృష్ణ, బిఎల్ఏ, బిఎల్ఓలు, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ప్రసాద్, శివ నాయక్, రాములు గౌడ్, సంగమేష్, ద్వారక నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చౌదరి, రాంచంద్రు ముదిరాజ్, ఉమా మహేష్, శ్రీధర్, ఆనంద్ రెడ్డి, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పులి శివకుమార్ గౌడ్



**బాలానగర్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** నూతనంగా బాలానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన పులి శివకుమార్ గౌడ్ శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, తెలంగాణ రాష్ట్ర ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ను మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు బండి రమేష్కు పులి శివకుమార్ గౌడ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ముఖ్యంగా బీద, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి డివిజన్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని శివకుమార్ గౌడ్ తెలిపారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నూతన డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత



**కుత్బుల్లాపూర్ జులై 10(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి నూతనంగా నియమి తులైన డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులకు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హన్మంతన్నమాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ మహిళ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అంజలి యాదవ్, పార్టీ నాయకులు, డీసీసీ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబు కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 10(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు వారి నివాసంలో కలిసి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం మరియు కొంపల్లి సర్కిళ్లలో రూ.13 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అంతర్గత సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,కమ్యూనిటీ హాల్లో నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను మంత్రి అందజేశారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నివేదికను పరిశీలించి సానుకూలంగా స్పందించారు. అలాగే, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను స్థానిక సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన పంపిస్తూ, వీలైనంత త్వరగా ప్రతిపాదిత పనులను మంజూరు చేసి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ పాటు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టులకు ఆంక్షలు లేకుండా
# ఉచిత బస్ పాసులు ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్

**జీడిమెట్ల జూన్ 10(ప్రజాజ్యోతి)** జర్నలిస్టులకు ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పాసుల సౌకర్యం కల్పించాలని పిలుపులో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులకు వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారు. ఇందులో భాగంగా ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్న ఇష్టంగా బస్సు పాసులు ఇస్తే నష్టం లేదని తెలిపారు. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు పరిణామమే అన్నారు. గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు మాట్లాడుతూ... జర్నలిస్టులకు మోయలేని భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈచార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు స్థానికంగా ప్రభుత్వానికి, ప్రజ లకు, ఆర్టీసీ సంస్థకు సేవ లందిస్తున్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడంతో వారిపై ప్రయాణ చార్జీల భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మ హిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మా కొద్దిమంది జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు. జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ జేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ కుమార్, నాయకులు ఇ.మం జుల, వంగరి రమేష్, కోటేశ్వ రరావు, రమేష్, శ్యామ్ ముది రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను
# ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**మాజీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్,**

**ఉప్పల్, జులై 11,(ప్రజా జ్యోతి):** మల్లాపూర్ డివిజన్ (పాత మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ అన్నపూర్ణ కాలనీ పంచముఖ హనుమాన్ ఆలయం నుండి ఓల్డ్ మీర్పేట్ హనుమాన్ ఆలయం వరకు నిర్మించదలచిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీవాసులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా విద్యుత్ తీగల మార్పు వంటి సమస్యలను లేవనెత్తగా మున్సిపల్ జలమండలి, విద్యుత్ అధికారులకు సమన్వయం చేస్తూ త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ వెడల్పునిర్మాణంతో వర్షం నీరు నిలవకుండా, స్థానికంగా నివాస ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటారని, ఈ నిర్మాణం పూర్తయితే డ్రైనేజీ నీరు రోడ్లపైకి రాకుండా ప్రధాన సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం వేణు గోపాల్, వర్క్ ఇనస్పెక్టర్ బిక్షపతి, కాలనీ అధ్యక్షులు పాండాల నరసింహ గౌడ్, సెక్రటరీ సంజయ్ నాయక్ నాయకులు ఉల్లెం బాలరాజు, కృష్ణ, వాసు చారి, బోనాల శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, రిజ్వాన్, అంజనీ ప్రసాద్, ప్రేమ్ సాగర్, స్వామి గౌడ్, శంకర్ గౌడ్, రాజలింగం, అజీజ్, కిట్టు, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## మల్లికార్జున నగర్‌లో సమగ్ర క్షేత్రస్థాయి
# తనిఖీ నిర్వహించిన ఎంఎంసీ కమిషనర్





**ఉప్పల్,జులై 11, (ప్రజా జ్యోతి):** పరిశుభ్రత, పచ్చదనం, అక్రమ నిర్మాణాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం కాలనీలో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలి సి డి వ్యర్థాలను అధీకృత రామ్‌కీ సంస్థ ద్వారానే తరలించాలి ఖాళీ స్థలాల పరిశుభ్రతపై యజమానుల బాధ్యతను నిర్ధారించాలి ప్లాంటర్ బాక్స్‌ల నిర్వహణతో పచ్చదనాన్ని పెంపొందించాలి నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్, డిప్యూటీ కమిషనర్, ఈఈ, డీఈ, ఏఈ, రామ్‌కీ సంస్థ ప్రతినిధులతో కలిసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో సమగ్ర క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో పారిశుద్ధ్యం, పచ్చదనం, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల నిర్వహణను పరిశీలించిన కమిషనర్ సంబంధిత విభాగాలకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**శానిటేషన్గ్ విభాగానికి ఆదేశాలు:**

- కాలనీ మొత్తం పరిశుభ్రంగా ఉండేలా ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.
- రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను వెంటనే తొలగించాలి.
- నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు (సి డి వేస్ట్ ) అధీకృత రామ్‌కీ సంస్థ ద్వారానే సేకరించి తరలించేలా చర్యలు తీసుకోవాలి.
- ఖాళీ స్థలాల యజమానులతో వాటిని శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలి.
- ప్రతి ఇంటి ముందు ఉన్న ప్లాంటర్ బాక్స్‌లను పరిశుభ్రంగా నిర్వహించాలి.

**అర్బన్ బయోడైవర్సిటీ (యు బి డి) విభాగానికి**



**ఆదేశాలు:**

- ప్లాంటర్ బాక్స్‌ల నిర్వహణలో శానిటేషన్ విభాగంతో సమన్వయంగా పనిచేయాలి.
- ప్లాంటర్ బాక్స్‌లలో మొక్కలు నాటేలా నివాసితులను ప్రోత్సహించాలి.
- ఉపయోగంలో లేని ఖాళీ ప్లాంటర్ బాక్స్‌లను తొలగించి పరిసరాలను అందంగా తీర్చిదిద్దాలి.

**టౌన్ ప్లానింగ్ విభాగానికి ఆదేశాలు:**

- రామ్‌కీ సంస్థ, భవన యజమానులు, శానిటేషన్ విభాగంతో సమన్వయం చేసి జడణ వ్యర్థాలను సకాలంలో తొలగించాలి.
- అనుమతులకు విరుద్ధంగా సెట్బ్యాక్‌లు ఉల్లంఘించిన భవనాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలి.

**ఇంజినీరింగ్ విభాగానికి ఆదేశాలు:**

- రహదారి నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే నిర్మాణ శిథిలాలను తొలగించి రహదారులను పరిశుభ్రంగా, అవరోధాలు లేకుండా నిర్వహించాలి. తనిఖీ సందర్భంగా కమిషనర్ స్థానిక నివాసితులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పరిశుభ్రత, పచ్చదనం, నాణ్యమైన పౌర మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఈ నెల 24 లోగా ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వాలి

---రాజేంద్రనగర్ నియోజకవర్గం ఈఆర్ఓ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ఓటర్లందరు ఈ నెల 24వ తేదీ లోగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ)లు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి తిరిగి బీఎల్ ఓ లకు పాస్ పోర్ట్ సైజు ఫోటో పెట్టి ఇవ్వాలని, అలా ఇచ్చిన వారి పేర్లు మాత్రమే జూలై 31న విడుదల చేసే ఓటరు జాబితా డ్రాఫ్ట్ లో ఉంటాయని రాజేంద్రనగర్ నియో జకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్వహించిన సమీక్షా సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎన్యుమరేషన్ ఫారాలను (ఈఎఫ్) డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. జూలై 24 లోగా ఓటర్లనుంచి వచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలన్నింటిని అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని మెల్లిగా పూర్తి చేసి ఇస్తామంటే ఓటరు పేరు త్వరలో వచ్చే డ్రాఫ్ట్ లో ఉండదన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఒక ఈఆర్ఓ, ఏడుగురు ఏఈఆర్ లు, 55 మంది వరకు సూపర్వైజర్లు, 547 మంది బీఎల్ఓ లు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి తిరిగి తీసుకునే పనిలో ఉన్నారన్నారు. రాజకీయ పార్టీల నుంచి నియమితులైన బీఎల్ఏ లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, య వజన సంఘాలు ఓటర్లను చైతన్యం చేసి సకాలంలో ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసే విదంగా చూడాలన్నారు. ఇప్పుడు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఇవ్వకపోతే ఆగస్టు లో అన్ని దృవీకరణ పత్రాలు పెట్టి ఫారం 6 సమర్పించాల్సి ఉంటుందని, అలా చేసిన వారి పేరు అక్టోబరు లో వచ్చే తుది ఓటరు జాబితా లో పొందుపరచడం జరుగుతుందన్నారు. అలా కాకుండ ఈ నెల 24లోగా ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తే బాగుంటుందని తెలిపారు. ఇతర సమాచారం కోసం ఈ క్రింద ఇచ్చిన ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

**ఏఈఆర్ ఓ ల పేర్లు, ఫోన్ నెంబర్లు :**

ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఆర్ఓ (గండిపేట్ తహసీల్దార్) – 7995086358.
జి లక్ష్మారెడ్డి, ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్, నార్సింగి) – 9121529597.
బి సురేందర్ రెడ్డి, ఏఈఆర్ ఓ (డిప్యూటీ కమిషనర్, రాజేంద్రనగర్) – 8712499 189.
బొమ్మ రాములు, ఏఈఆర్ఓ (తహసీల్దార్, రాజేంద్రనగర్) – 9849904231.
మల్లయ్య, ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్, అత్తాపూర్) – 6309529286.
సుమన్ రావు, ఏఈఆర్ఓ (డిప్యూటీ కమిషనర్, శంషాబాద్) – 7337336191.
అమర్ లింగం గౌడ్, ఏఈఆర్ఓ (తహసీల్దార్, శంషాబాద్) – 9849904287.

## ప్రభుత్వ పాఠశాల భవనానికి రంగులు వేయించిన నర్వ పవన్

**హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, స్థానిక ప్రజలు**




**కూకట్ పల్లి, జూలై 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ కాలనీ మూడవ ఫేజ్ భువన విజయం గ్రౌండ్స్ సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం, పాఠశాల గదులు సరికొత్త పెయింటింగ్‌తో నూతన శోభను సంతరించుకుంది. గత కొన్ని ఏళ్లుగా రంగులు వెలిసిపోయి వెలవెల బోయిన పాఠశాల పరిస్థితిని చూసిన దాత నర్వ పవన్ కుమార్ చలించిపోయి తన స్వంత ఖర్చులతో పాఠశాల భవనానికి, పాఠశాల ప్రాంగణానికి రంగులు వేయించడంతో పాఠశాల నేడు పెయింటింగ్‌తో నూతన శోభను సంతరించుకుంది. ప్రభుత్వ పాఠశాలను తన సొంత ఖర్చులతో నర్వ పవన్ కుమార్ రంగులు వేయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠల్ మాట్లాడుతూ రంగులు వెలిసిపోయి వెలవెల బోతున్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని చూసిన దాత నర్వ పవన్ కుమార్ ముందుకు వచ్చి పెయింటింగ్ వేయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా మారిన తరగతి గదులను చూసి పిల్లలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మా విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, వారికి ఇంతటి చక్కని వాతావరణాన్ని బహుమతిగా ఇచ్చిన నర్వ పవన్ కుమార్ కు పాఠశాల తరపున నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్ననన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానం ఆస్తుల బహిరంగ వేలం పూర్తి

**- మూడు సంవత్సరాలకు భూమి నెలసరి అద్దె రూ.1.06 లక్షలు**

**- కల్యాణ మండపం నెలసరి అద్దె రూ.37 వేలకు కేటాయింపు**

**- పారదర్శకంగా నిర్వహించిన వేలం ప్రక్రియ**

**ఉప్పల్,జూలై10,(ప్రజా జ్యోతి):** దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని ఓల్డ్ రామంతాపూర్ మల్లికార్జున స్వామి దేవస్థానానికి చెందిన ఆస్తుల బహిరంగ వేలం నిర్వహించారు. ఉప్పల్ మండలం,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని సర్వే నంబర్--1లో గల 1 ఎకరం 12 గుంటల భూమిని మూడు సంవత్సరాల కాలానికి నెలసరి రూ.1,06,000 అద్దెకు కే. మల్లేష్ దక్కించుకున్నారు. అదే విధంగా దేవస్థానానికి చెందిన కల్యాణ మండపాన్ని మూడు సంవత్సరాల కాలానికి నిర్వహించిన బహిరంగ వేలంలో నెలసరి రూ.37,000 అద్దెకు ఎం. నాగరాజు సొంతం చేసుకున్నారు. వేలం కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి జయరామయ్య, చైర్మన్ శాగ శ్రీధర్, ప్రధాన అర్చకుడు ఎం. శేఖర్ బాబు శర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కాసర్ల శేఖర్ రెడ్డి, చిటికెల కృష్ణయ్య, మెంగ శోభ, ముదిగొండ అరుణ్ సాయి, లోడె సిరీష్, సీమకండ్ల జంగయ్య, మాజీ చైర్మన్ నామ్ రాజిరెడ్డి, ఖిల్లా మైసమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి ప్రవీణ్ కుమార్, ఆలయ సిబ్బంది, రామంతాపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు. దేవస్థానానికి చెందిన ఆస్తులను బహిరంగ వేలం ద్వారా కేటాయించడం వల్ల నెలకు మొత్తం రూ.1.43 లక్షల ఆదాయం సమకూరనుంది.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలిచ్చేవరకు వదిలిపెట్టం




**– ప్రభుత్వానికి ఎమ్మెల్సీ మల్కశ్రీ కొమరయ్య సీరియస్ వార్నింగ్**

**శేరిలింగంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి):** శుక్రవారం హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బి జె ఎల్ పి లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ గౌతమ్ రావు ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రేయింబర్స్ మెంట్ పై ఫీజు బకాయి బిజెపి లడాయి పేరుతో ప్రత్యేక వర్క్ షాప్ పార్టీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య – రాష్ట్రంలో ఫీజు రేయింబర్స్మెంట్ బకాయిలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చ ఫీజు రేయింబర్స్ మెంట్ బకాయిలపై త్వరలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేయాలనీ తీర్మానం త్వరలో కార్యాచరణ తేదీలు ప్రకటిస్తామ్మన్న కమలం పార్టీ పెద్దలు, ప్రజాప్రతి నిధులుకామెంట్స్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారంగా మారుతోంది సరైన సమయంలో విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్ అందక పోవడంతో అటు ప్రయివేట్ విద్యాసంస్థలు సరిగా నడపలేని పరిస్థితి విద్యార్తుల చదువులు పూర్తైనప్పటికీ సర్టిఫికెట్స్ కోసం ఇబ్బంది పడాల్సిన దుస్థితి ఇప్పటి వరకు 10 నుంచి 12వేల కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. సుమారు 4లక్షల మంది బాధితులు ఉన్నారు. వారందరికీ న్యాయం జరిగే వరకు బిజెపి తరపున పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదిగతంలో రైతుల ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ తరపున బస్సు యాత్ర చేసి మనం సక్సెస్ అయ్యాము అదే స్ఫూర్తితో ఈ ఫీజు రేయింబర్స్ మెంట్ పై ప్రజాపోరాటాలు చేసి ప్రభుత్వం మెడలు వంచాలి.ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించేలా ఒత్తిడి తీసుకొచ్చి బాధితులకు న్యాయం చేయాలి.అందుకోసం మనమంతా కలిసి కట్టుగా పార్టీ కార్యాచరణను సీరియస్ తీసుకొని క్షేత్ర స్థాయి నుంచి పోరాడాలి అందుకోసం పార్టీ కార్యకర్తలు సంసిద్దులై ఉండాలి గత కొన్నేళ్లుగా విద్యాశాఖపై బీఆరెస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఒకప్పుడు 18 % ఉన్న నిధుల కేటాయింపులు ఇప్పుడు 7,8 శాతానికి తగ్గించారు.ఈ నిదుకు ఉద్యశాఖలో ఉద్యోగుల జీతం బత్యాలకే సరిపోవడం లేదు ఇప్పటికైనా విద్యాశాఖలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు లక్ష కోట్లతో ప్రత్యేక గ్రాంట్ ఏర్పాటు చేయాలి.ఈ నిధులతో పెండింగ్ ఫీజు బకాయిలు ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వాలి. అని ఎమ్మెల్సీ మల్కం కొమరయ్య అన్నారు.

# ఉప్పర్‌పల్లిలో ఘనంగా స్వామివార్ల తృతీయ వార్షికోత్సవం




**పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, జూలై 10 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ సాయిబాబ మందిరంలో శ్రీ గణపతి స్వామి, శ్రీ సాయినాథ స్వామి, మరియు శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల తృతీయ (3వ) వార్షికోత్సవ వేడుకలు ఈరోజు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది

**ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి**

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**



**కొత్తూర్ జులై 10 (ప్రజా జ్యోతి)** ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది,ప్రతి అర్హుడైన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పకుండా పరిశీలించుకోవాలి,స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటరు జాబితా నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు.శుక్రవారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో పాలకవర్గంతో కలిసి ఇంటింటికి బిఎల్ఓ పత్రాలతో పాట తిరిగి తిరిగి ఇచ్చే ఎస్ఐఆర్ పత్రాలను కూడా సర్పంచ్ బోకుల శ్రీరాములు పంచారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..బూత్ లెవల్ అధికారులు తో మాట్లాడి,ఓటరు నమోదు ఫారాలు పూర్తిగా పరిశీలించి,ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితమైన వివరాలతో నింపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించి, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును నమోదు చేసుకునేలా అధికారులు పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో కీలకమని పేర్కొంటూ,ప్రతి ఓటరు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ లావణ్య,వార్డ్ సభ్యులు బోకుల రాజు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,అంగన్వాడీ టీచర్ రెజీనా, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ నిర్వీర్య చర్యలు ఉపసంహరించుకోవాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్**
**మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ్ కుమార్**
**విద్యార్థినిలకు ఐసిసీ కమిటీలు ఏర్పాటు చేయాలి**
**ప్రైవేటు విద్యాసంస్థల ఫీజు దోపిడీ నియంత్రించాలి**
**సమస్యలు పేరుకుపోయినా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి**
**న్యాయమైన సమస్యల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత**
**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్**



**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్, మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ కుమారు అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ పాఠశా లలో, జూనియర్ కళాశాలలో నిర్వ హించిన బంద్ విజయ వంతం అయ్యింది. ఏర్పుల తరంగ్, విప్లవ కుమార్ మాట్లా డుతూ అధ్యాప కులు, అధ్యాప ేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబ ర్స్‌మెంట్ బకా యిలు, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీపై, విద్యార్థినిల భద్రత వంటి సమస్యలు పేరుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాల కల్పన, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం అమలు, విద్యార్థినిల భద్రత కోసం విద్యా సంస్థల్లో ఐసీసీ కమిటీలను ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో శివ, రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ ఆధారాలతో చాకచక్యంగా సెల్‌ఫోన్ స్నాచింగ్ కేసు చెడుంపు

**దర్యాప్తు అధికారి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కు ప్రశంసలు**




**మేడ్చల్, జూలై 10 (ప్రజాజ్యోతి):** జూన్ 19న మేడ్చల్ చెక్‌పోస్ట్ సమీపంలో ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్తుండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగుడు సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు అధికారి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విచారణ చేపట్టిన బృందం ఘటనాస్థల పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించింది. సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారాన్ని సమన్వయం చేస్తూ నిందితుడి కదలికలను గుర్తించి, అతడిని మేడ్చల్‌లో ప్లంబర్‌గా పనిచేస్తున్న నవీన్‌గా గుర్తించారు.అనంతరం చేపట్టిన వాహనాల తనిఖీల్లో కీస్తాపూర్ వద్ద నవీన్ పోలీసులకు చిక్కాడు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు.సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగిస్తూ తక్కువ సమయంలోనే కేసును ఛేదించిన దర్యాప్తు అధికారి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ పనితీరుపై పోలీసు వర్గాల్లో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు దర్యాప్తులో ఎస్ఐ నవీన్ కుమార్ తో పాటు కానిస్టేబుళ్లు నరసింహారెడ్డి, దినేష్, ఝాన్సీ, భీమేష్ కీలక పాత్ర పోషించారు. బృంద సమన్వయం, సాంకేతిక విశ్లేషణ, వేగవంతమైన చర్యలతో నిందితుడిని అరెస్టు చేసి కేసును ఛేదించడంలో వారి కృషి అభినందనీయమని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

# వాటర్ వర్క్స్ సిజిఎం పంకజను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై 11,(ప్రజాజ్యోతి)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో తాగునీటి సరఫరా, నీటి ఒత్తిడి సమస్యలు, కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, లీకేజీల నివారణ, మురుగునీటి నిర్వహణ తదితర అంశాలపై వాటర్ వర్క్స్ సీజీఎం పంకజా ఐఏఎస్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని వివిధ డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పాత పైప్‌లైన్‌ల కారణంగా తరచూ ఏర్పడుతున్న లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి సమస్యలు అధికంగా ఉన్న కాలనీలలో ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. సమావేశంలో అధికారులు నియోజకవర్గంలో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ పనుల పురోగతిని వివరించగా, ప్రజల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న

**– విద్యాసంస్థలకు**

**ఏఐఎస్ఎఫ్ అభినందనలు**




**శేరిలింగంపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన విద్యా సంస్థల బంద్‌కు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ బంద్‌లో పాల్గొనడం అభినందనీయమని ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సమితి అధ్యక్షుడు టి. నితీష్ ధర్మ తేజ అన్నారు.విద్య హక్కును పరిరక్షించడం, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం తగ్గించడం, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ బంద్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, ప్రజాసంఘాలు విశేష సహకారం అందించారని తెలిపారు.ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈ బంద్‌ను విజయవంతం చేసిన ప్రతి విద్యాసంస్థ యాజమాన్యానికి, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రజలకు ఏఐఎస్ఎఫ్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం జరిగే వరకు ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రభుత్వం వెంటనే విద్యా రంగ సమస్యలపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని టి. నితీష్ ధర్మ తేజ డిమాండ్ చేశారు.

# ప్రజల కోసం ఎంతకైనా సిద్ధం.. ఏకే-47తో కాల్చి చంపుతామన్నా రాజీపడను -- ఎంపీ ఈటెల రాజేందర్





. రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెడితే ఖబర్దార్
. దేశం ఫస్ట్.. తెలంగాణ ఫస్ట్.. పార్టీ నెక్స్ట్.. పర్సన్ లాస్ట్
. బోయినపల్లి మీడియా సమావేశంలో ప్రభుత్వ తీరుపై ఘాటు విమర్శలు

**బోయినపల్లి, జూలై 10 (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు, సాగునీటి అంశాలపై వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం బోయినపల్లిలోని గాయత్రీ గార్డెన్స్‌లో రిటైర్డ్ ఇంజనీర్లు, కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదతో పాటు బీజేపీ నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతం దేశం ఫస్ట్, పార్టీ నెక్స్ట్, పర్సన్ లాస్ట్. నేను తెలంగాణ మట్టిబిడ్డను కాబట్టి తెలంగాణ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, పర్సన్ లాస్ట్ అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నాను. ఏకే-47తో కాల్చి చంపుతామని బెదిరించినా ప్రజల సమస్యల విషయంలో రాజీపడను. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను అని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించబోమని హెచ్చరించిన ఆయన, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని పూర్తిగా వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే రాజకీయ కక్షతో ప్రజలకు, రైతులకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకోవద్దని ప్రభుత్వానికి సూచించారు. హైదరాబాద్‌కు ఇప్పటికే 107 ఎంజీడీల మేర నీటి కొరత ఉందని, భవిష్యత్తులో నీటి సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. నదుల్లో వృథాగా పోతున్న నీటిని ఎత్తిపోసి రైతులకు, ప్రజలకు అందించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు కోపం వస్తే ఎంతటి నాయకుడైనా నిలవలేడు. విమర్శలు చేయడం మానేసి ఇంజనీర్లతో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపాలి. మేధావులమని చెప్పుకోవడం కాదు, ప్రజల కష్టాలు అర్థం చేసుకుని పనిచేయాలి అని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనలను తాము వ్యతిరేకించడం లేదని స్పష్టం చేసిన ఆయన, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలను బయటపెట్టి బాధ్యుల నుంచి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈటెల రాజేందర్ ధర్మం కోసం, ప్రజల కోసం ఎంతకైనా సిద్ధంగా ఉంటాడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్లు సత్యరెడ్డి, గోలి దామోదర్ రెడ్డి, జగదీశ్వర్, బీజేపీ నాయకులు గిరివర్ధన్ రెడ్డి, సురేష్ యాదవ్, మహేష్ కుమార్, బీఎన్ శ్రీనివాస్, వైశాలిని తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ ఏరియా లో ట్రాఫిక్ సమస్యలపై వినతి పత్రం





**ఉప్పల్,జులై11,(ప్రజా జ్యోతి)** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిలకనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నాచారం ఇండస్ట్రియల్ ప్రాంత ట్రాఫిక్ సమస్యపై అధికారులకు వినతిపత్రం, నాచారం ఇండస్ట్రియల్ ఏరియాలోని రోడ్ నెం. 13 లో గేటు మూసివేయడంతో చిలకనగర్ చౌరస్తాలో గత కొంతకాలంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఈ రహదారి ని వినియోగించే వేలాది మంది ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, నాచారం ఇండస్ట్రియల్ ప్రాంతంలోని వివిధ కంపెనీల్లో విధులు నిర్వహించే కార్మికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రతి రోజు ఒకటి నుంచి రెండు గంటల వరకు విలువైన సమయం వృథా అవుతుండటంతో పాటు ప్రజల దైనందిన జీవితంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ ప్రజా సమస్యను దృష్టిలో ఉంచుకుని, చిలకనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నాచారం ఇండస్ట్రియల్ చైర్మన్‌ను సంబంధిత కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. రోడ్ నెం. 13ను వెంటనే ప్రజలకు అందుబాటు లోకి తీసుకువచ్చి ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు అధికారులను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి సానుకూలంగా స్పందించారు. ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలను అత్యవసరంగా చేపట్టి, వీలైనంత త్వరగా రోడ్డును క్లియర్ చేసి ట్రాఫిక్‌ను సాధారణ స్థితికి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యపై నిరంతరం పోరాడుతూ, ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వారి తరపున బాధ్యతాయుతంగా పని చేస్తామని స్పష్టం చేశారు.

# మూడు జోన్లలో ఫుట్‌పాత్ అక్రమణాల తొలగింపు







**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి):** మూడు జోన్లలో వాక్ ఫ్రీ ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. పాదచారులకు సురక్షితమైన, నిరంతరాయమైన నడక మార్గాలను అందించాలనే లక్ష్యంతో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు నేడు మూడు జోన్లలో ఒకేసారి వాక్ ఫ్రీ -- ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. జోనల్ కమిషనర్లు, సర్కిల్ అధికారులు, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించి, పాదచారులకు సురక్షితమైన నడక మార్గాలను పునరుద్ధరించారు. శేరిలింగంపల్లి జోన్ 5 రహదారి విభాగాలు 9.86 కి.మీ. 193 ఆక్రమణలు తొలగింపు. కూకట్‌పల్లి జోన్ 3 రహదారి విభాగాలు 3.50 కి.మీ. 89 ఆక్రమణలు తొలగింపు. కుత్బుల్లాపూర్ జోన్ 7 రహదారి విభాగాలు 8.92 కి.మీ. 206 ఆక్రమణలు తొలగింపు. కార్యక్రమం చేపట్టారు. 15 రహదారి విభాగాల్లో ప్రత్యేక డ్రైవ్, 22.28 కి.మీ. మేర ఫుట్‌పాత్‌లు ఆక్రమణల నుంచి విముక్తం, 488 ఆక్రమణలు తొలగింపు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ఫుట్‌పాత్‌లు పూర్తిగా పాదచారుల కోసమేనని, వాటిపై ఎలాంటి ఆక్రమణలను సహించబోమని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన నడక మార్గాలను అందించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమణల రహితంగా ఉంచేందుకు ప్రజలు, వ్యాపారులు, వాణిజ్య సంస్థలు సహకరించాలని కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది. స్వేచ్ఛగా నడవండి... సురక్షితంగా చేరండి... అందమైన ప్రజా ప్రదేశాలను కలిసి నిర్మిద్దాం. అని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పిలుపునిచ్చారు.

# విజ్ఞాన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆలంపల్లి జంగయ్య
మంతన్ గౌరెల్లిలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ప్రారంభం
భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి
నిరంతర అధ్యయనం వల్లే ఆలోచన శక్తి పెంపొందింపు
గ్రామాల్లో విజ్ఞాన కేంద్రాల ఏర్పాటు అత్యంత ఆవశ్యకం
గ్రామాల్లో విజ్ఞాన కేంద్రాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి



**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** విజ్ఞాన భాండాగారాన్ని పెంపొందించే విజ్ఞాన కేంద్రాన్ని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆలంపల్లి జంగయ్య అన్నారు. మంతన్ గౌరెల్లిలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జంగయ్య ఇతరులను మాట్లాడారు. గ్రామాల్లో విజ్ఞాన కేంద్రాల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని ప్రభుత్వమే విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. యువత హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలన్నారు. భగత్ సింగ్ నిరంతరం అధ్యయనంపై దృష్టి ఉంచేవారని నిరంతర అధ్యయనం వల్లే సృజనాత్మక శక్తి ఆలోచన విధానం పెంపొందుతాయని చెప్పారు. స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువత ముందుకు రావాలన్నారు. ప్రధానంగా యువతను బలహీనపరిచే డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు కొండ్రు భాస్కర్ తదితరులు ఉన్నారు.

# మల్కాజ్‌గిరిని సురక్షితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

పోలీస్--మున్సిపల్ శాఖల సమన్వయ సమావేశం



**ఉప్పల్,జూలై11,(ప్రజాజ్యోతి):** మల్కాజ్‌గిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.సుమతి, ఐపీఎస్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ తో సమన్వయ సమావేశం జరిగింది. రోడ్డు భద్రత, ట్రాఫిక్ సమస్యలు, మహిళలు--పిల్లల రక్షణ, మాదకద్రవ్యాల నియంత్రణ, సీసీటీవీ కెమెరాల విస్తృత ఏర్పాటు గురించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై చర్చించి, రెండు శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జులై 11,(ప్రజా జ్యోతి)** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానల ఏర్పాటు కోసం వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ దవాఖానల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు, అవసరమైన మందులు సకాలంలో అందించడంతో పాటు ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని ఎమ్మెల్యే వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# కార్మికులను అకారణంగా తొలగించడం చట్ట విరుద్ధం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు యెలమోని స్వప్న
మిడ్ డే మీల్స్ కార్మికుల తొలగింపును నిరసిస్తూ ధర్నా
సిఐటియు ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో నిరసన
ఎమ్మెల్యే కలెక్టర్కు చెప్పినా భయం లేదన్న ప్రిన్సిపల్
కొత్త కార్మికులు పర్సంటేజ్ ఇస్తారనడం విడ్డూరం
మెనూ విషయంలో అవినీతికి పాల్పడుతున్న ప్రిన్సిపల్
కార్మికులపై దుర్భాషలాడిన టీచర్లను సస్పెండ్ చేయాలి




**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపు విషయం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి, కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన భయపడేది లేదని ప్రిన్సిపల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మిడ్ డే మీల్స్ యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు ఎలమోని స్వప్న మండిపడ్డారు. గున్గల్ లో మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజన కార్మికులను తొలగింపును నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులంతా ధర్నాకు దిగారు. స్వప్న మాట్లాడుతూ.. 22 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులను అనేక ఒత్తిడిలకు గురి చేస్తూ పై పెచ్చు వారిపై పోలీసు కేసులు పెడతామంటూ ప్రిన్సిపల్ లావణ్య బెదిరిస్తున్నారని కార్మికులను ఆకారణంగా తొలగించడం చట్ట విరుద్ధమే అన్నారు. పాత కార్మికుల స్థానంలో కొత్త కార్మికులను నియమించుకుంటే పర్సంటేజీ ఇస్తారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. విద్యార్థులకు లభించాల్సిన మెనూ విషయంలో అవినీతికి పాల్పడుతున్నారని విమర్శించారు. కార్మికులు సరిగా వంట చేయడం లేదని ఒత్తిడి తెస్తూనే ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నారని అన్నారు. కార్మికులను ఎందుకు తొలగించారని టీచర్లు యాదగిరి, ప్రవీణ్ దుర్భాషలాడి కొట్టడానికి దిగారని వీరిపై చర్యలు తీసుకోవాలన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు వంట వండుతున్నారని కార్మికుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మండలం కన్వీనర్ చందు నాయక్, మిడ్ డే మిల్స్ కార్మికులు పాల్గొన్నారు.

# టీ-హబ్, హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఏఐ ఆధారిత సెమీకండక్టర్ శక్తి

-- సమర్థ హార్డ్‌వేర్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగింపు

**శేరిలింగంపల్లి,జూలై 10 (ప్రజాజ్యోతి):** విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో, అమెరికాలోని పెన్ స్టేట్ యూనివర్సిటీ సహకారంతో నిర్వహించిన కృత్రిమ మేధస్సు ఆధారిత సెమీకండక్టర్,శక్తి-సమర్థ హార్డ్‌వేర్" అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్ నేడు హైదరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఐఈఈఈ సర్క్యూట్స్ అండ్ సిస్టమ్స్ హైదరాబాద్ చాప్టర్ సాంకేతిక సహకారం అందించాయి. ఈ వర్క్‌షాప్‌ను విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీకి చెందిన విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,విష్ణు ఇంజినీరింగ్ కళాశాల ఫర్ ఉమెన్, బీవీఆర్ఐటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ హైదరాబాద్, బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో దేశ విదేశాల నుండి 350 మందికి పైగా ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమల నిపుణులు,విధాన రూపకర్తలు మరియు విద్యార్థులు పాల్గొని కృత్రిమ మేధస్సు, విఎల్ఎస్ఐ, సెమీకండక్టర్ సాంకేతికతలు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, ఫోటానిక్స్, ఎడ్జ్ కంప్యూటింగ్,ఇంటెలిజెంట్ పవర్ ఎలక్ట్రానిక్స్, తదుపరి తరం




హార్డ్‌వేర్ వ్యవస్థలపై సవివరంగా చర్చించారు. మొదటి రోజు జరిగిన సాంకేతిక దసదస్సుల్లో నూపూర్ షా,నవీన్ బిష్ణోయ్ మార్వెల్ టెక్నాలజీ,ప్రొఫెసర్ శరత్ శ్రీరామ్ ఆర్ఎంఐటి విశ్వవిద్యాలయం,రవికాంత్ రెడ్డి ఎన్ఎక్స్ పి,డాక్టర్ చరణ్ గురుమూర్తి టాటా ఎలక్ట్రానిక్స్, డాక్టర్ భగవతి ప్రసాద్ ఐఐఎస్ సి బెంగళూరు,డాక్టర్ సూరజ్ రంగరాజన్ అప్లైడ్ మెటీరియల్స్ ఇండియా,డాక్టర్ నికిత అంబాసనా సిమ్‌యోగ్ టెక్నాలజీ,శరత్ బాబు కోటంరాజు ఏఎండి, తదితర ప్రముఖులు ఏఐ ఆధారిత నెట్‌వర్క్ పరివర్తన, సెమీకండక్టర్ ఆవిష్కరణలు, బయోసెన్సింగ్,ఎడ్జ్ కంప్యూటింగ్,మెమరీ టెక్నాలజీలు, అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్, సెమీకండక్టర్ టెస్టింగ్, ఫిజికల్ ఏఐ వంటి అంశాలపై ప్రసంగించారు.

# పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

## ట్రాఫిక్ పోలీసులకు జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి గౌడ్ వినతి





**అల్వాల్, జూలై 9 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్‌లోని సూర్యనగర్ కాలనీలో ఉన్న పలు పాఠశాలల సమీపంలో విద్యార్థుల భద్రత దృష్ట్యా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి గౌడ్ ట్రాఫిక్ పోలీసు అధికారులను కోరారు. ఈ మేరకు అల్వాల్--మల్కాజ్‌గిరి జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ట్రాఫిక్ పోలీస్‌కు ఆమె లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. సూర్యనగర్ కాలనీలోని ఫన్‌స్టోన్ ప్రీ స్కూల్, వావ్ కిడ్స్ ప్రీ స్కూల్, సెయింట్ అల్ఫోన్సస్ హై స్కూల్ తదితర విద్యాసంస్థల ఎదుట ప్రతిరోజూ భారీగా విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల బస్సులు, పాదచారులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలల సమీపంలో తగిన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, స్కూల్ జోన్ హెచ్చరిక బోర్డులు మరియు వేగ పరిమితి సూచికలు ఏర్పాటు చేయడం, పాఠశాల ప్రారంభం మరియు ముగింపు వేళల్లో ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని నియమించడం, అధిక వేగంతో వెళ్లే వాహనాలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో జ్యోతి గొట్టిముక్కుల, లావణి,వనజ, జ్యోతి,అంజన్న,జగనదం, శ్రీనివాస్ గౌడ్ ,భూమయ్య ఇతరులు పాల్గొన్నారు. అదేవిధంగా, ఇదే రహదారిపై గతంలో పలు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం, గాయాల ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తుచేస్తూ, విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి వెంటనే చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ శాఖను జ్యోతి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# సర్‌లో పేరు లేకుంటే.. ఓటు హక్కు ప్రమాదంలో..!

## శని, ఆదివారాల్లో ప్రత్యేక డ్రైవ్

## ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా పూర్తి చేయాలి

## ఓటర్లకు ఆర్డీవో పార్థసారథి సూచన

**చేవెళ్ల, జూలై 10 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేయాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసారథి పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ లక్ష్యానికి తగ్గట్టుగా జరగకపోవడంతో శని, ఆదివారాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు వెల్లడించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి తహసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ సిబ్బంది, బీఎల్‌వోలు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు విద్యావంతులు, విద్యార్థులు కూడా సామాజిక బాధ్యతగా సర్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 32 శాతం ఆన్‌లైన్ నమోదు పూర్తైందని, రెండు రోజుల్లో దానిని 50 శాతానికి పెంచే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. సర్ జాబితాలో పేరు నమోదు కాకపోతే భవిష్యత్తులో ఓటు హక్కు పొందేందుకు స్థానిక నివాస ధ్రువీకరణతో పాటు పలు ఆధార పత్రాలు సమర్పించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్యూమరేషన్ ఫారం అందని వారు తమ ఈపిక్ (జూ×జ) నంబర్‌ను సంబంధిత



తహసీల్దార్ కార్యాలయానికి అందజేస్తే కొత్త ఫారం అందజేస్తామని చెప్పారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని ఆర్డీవో పార్థసారథి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) జన్మదిన వేడుకలు

## సేవా కార్యక్రమాలు నిర్వహించిన టీఎన్‌జీఓస్ యూనియన్





**హైదరాబాద్, జూలై 10 (ప్రజా జ్యోతి) :** టీఎన్‌జీఓస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ ముజీబ్ జన్మదినాన్ని పురస్కరించుకుని టీఎన్‌జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్ నాయకత్వంలో జిల్లా కార్యదర్శి ఎం.భాస్కర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలోని పేద, నిరుపేద రోగులు, వారి సహాయకులకు టిఫిన్‌లు పంపిణీ చేశారు. అలాగే స్టడీ సర్కిల్‌లోని ప్రభుత్వ మోడల్ ఆలియా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ) కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, ఏపీఆర్‌వో వహీద్, ఐటీఐ సత్యనారాయణ, బాలాజీ, గొస్వామి, మహమ్మద్, ఉస్మాన్ భాయ్, రామకృష్ణ, స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం ఉపాధ్యక్షుడు ఎ.రుగేష్, ప్రజా కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, ఈసీ సభ్యులు ముజాహిద్ అలీ, ప్రియదేవ్ ఠాకూర్, మొయినుద్దీన్, ఫోరం జాయింట్ సెక్రటరీ రమేష్, సుదర్శన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్, శేఖర్, ప్రచార కార్యదర్శి శివ, అరుణ జ్యోతి, అఖిల్, ఈసీ సభ్యుడు ఎం.యోగేందర్‌తో పాటు జి.రాజ్‌కుమార్, జి.శ్రీకాంత్, రాజేందర్, అర్చన, విజయలక్ష్మి, హైమావతి, ప్రవీణ, మీర్జా, లావణ్య, బషీర్, మంజు, ఓవైస్, సుమన్, ఇమ్రాన్, రేణుక, రాణి, సతీష్, రామకాంత్, పి.శ్రీకాంత్, కె.హేమావతి, సూర్య, ఖాజా సొహైల్ అహ్మద్, ఫయ్యాజ్ అలీ, అజ్మత్, శ్వేతి, జకీర్, జంబయ్య, కృష్ణ, అనిల్, గౌసియా, చైతన్య, ఆదినారాయణ, వేణు, జగదీష్, కలీమ్, శశాంక్, సౌజన్య, సుకన్య, ఎండీఎం శ్రీకాంత్, పరమేశ్, కుశాల్, రవి, శంకర్, సునీత, పూర్ణిమ, లత, శశికళ, రోషన్, లక్ష్మి, మరతమ్మ, ప్రవీణ్, రాజు, దామోదర్, జయరాజ్, ఓంసాయి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు

మండల వ్యవసాయ అధికారి రవినాథ్

నిర్దేశించిన యాప్ లోనే యూరియా ఎరువుల బుకింగ్

రైతు రిజిస్ట్రేషన్ తోనే సంక్షేమ పథకాల లబ్ధి

రైతులంతా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



**యాచారం, జులై 10 (ప్రజాజ్యోతి):** యూరియా కోసం రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని ఒకటి రెండు రోజుల వ్యవధిలోనే యూరియా ఎరువులు అందుబాటులోకి రానున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవినాథ్ చెప్పారు. శుక్రవారం ఆ గ్రామాల్లోని రైతుల పొలాలను రవినాథ్ సందర్శించారు. యూరియా ఎరువులను రైతులు ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ లోనే బుక్ చేసుకోవాలన్నారు. యాప్ విషయం తెలియని రైతులు ఏఈఓ లను ఎరువుల డీలర్లను, సమీప మీసేవ సిఎస్సి సెంటర్ సంప్రదిస్తే 1800237157 టోల్ ఫ్రీ ని సంప్రదించి సేవలు పొందవచ్చు అన్నారు. రైతులంతా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే పీఎం కిసాన్, రైతు భరోసా, రైతు బీమా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వర్తిస్తుందన్నారు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, డ్రిప్ స్ప్రింక్లర్ లు ఇతర అవకాశాలు పొందడంలో అర్హులవుతారన్నారు. రైతులంతా విషయాన్ని గమనించి తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# రైతులందరూ 'హాకా ఆగ్రో' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



**తలకొండపల్లి జూలై,10 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఆకా సెంటర్ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నేతలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు స్థానికంగానే అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.రైతులకు ఈ ఆకా సెంటర్ అన్ని వేళలా ఉపయోగపడేలా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా హకా సెంటర్ ను ప్రారంభించడానికి హాజరైన ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో ఓటరు జాబితా డిజిటలైజేషన్,నమోదు,సవరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తలకొండపల్లి తహసీల్దార్ కె.రమేశ్ కుమార్ తో మాట్లాడి ప్రతి బూతు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మెదక్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల స్థితిగతులపై ఎంఈవో చాంప్లా నాయక్ తో ఫోన్లో మాట్లాడి ఉపాధ్యాయుల కొరతపై ఆరాతిసి ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎంఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో 'ఎస్ఐఆర్' ప్రక్రియను వేగవంతం చేయాలి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటిస్తూ ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు. ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని,నిర్లక్ష్యం చేయకుండా పేరు నమోదు,మార్పులు,చేర్పులు పూర్తిచేసుకోవాలని సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గురువారం వరకు 13.6 శాతం మేర ప్రక్రియ పూర్తయిందని,వచ్చే పది రోజుల్లో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బూత్ కూ ఒక ఉపాధ్యాయుడిని సహాయకుడిగా నియమించి డిజిటలైజేషన్ ను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రమేష్,ఆయా గ్రామాల సర్పంచ్ లు రామ్ లక్ష్మణ్,రాజు,భాగ్యమ్మ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,నాయకులు భగవాన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,కసిరెడ్డి విజేందర్ రెడ్డి,నరేందర్ గౌడ్,అవంచ నర్సింహారెడ్డి,శ్రీశైలం,మెరిగే గోపాల్,రాజేందర్ నాయక్,రేణు రెడ్డి దేవి,రాములు,అజీమ్,కృష్ణ,గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యం సహించం

కలెక్టర్ దీపక్ తివారీ




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 10( ప్రజా జ్యోతి):** ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ హెచ్చరించారు. శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా తహసిల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో జూలై 20లోపు డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం 15 శాతం మాత్రమే డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 15 శాతం పురోగతితో పాటు రోజుకు 100 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. గ్రామాల్లో టామ్‌టామ్, చెత్త సేకరణ వాహనాల ద్వారా ముందస్తు సమాచారాన్ని అందించి ప్రజల్లో అవగాహన పెంచాలని చెప్పారు. డిజిటలైజేషన్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను జిల్లా అధికారులు స్వయంగా సందర్శించి సమీక్షించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఐకెపి ఏపీఎంలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, రిసోర్స్ పర్సన్ల సహకారం తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్కరు ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని స్పష్టం చేశారు. శని, ఆదివారాల్లో పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనాలని, ఈ నెల 13వ తేదీ ఉదయం లోపు కనీసం 45 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అధికారులు సెలవులు తీసుకోరాదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పీ సీఈఓ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, మెప్మా పీడీ రవికుమార్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్, డిడబ్ల్యూఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.


Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ఉప సర్పంచ్ సతీష్ కుమార్‌కు అండగా రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం

- సతీష్ కుమార్‌పై కక్షసాధింపు చర్యలు సరికాదు
- జలాల్‌పూర్ ఘటనపై ఆందోళన వ్యక్తం చేసిన రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం
- కక్షసాధింపు రాజకీయాలు వీడి గ్రామాభివృద్ధికి కృషి చేయాలి: రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్



బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జలాల్‌పూర్ గ్రామ ఉప సర్పంచ్ సతీష్ కుమార్ పై జరుగుతున్న రాజకీయ కక్షసాధింపు చర్యలను నిరసిస్తూ రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం జలాల్‌పూర్ గ్రామానికి చేరుకుని సతీష్ కుమార్‌ను పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొట్ల కార్తీక్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఉప సర్పంచ్ సతీష్ కుమార్‌పై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం బాధాకరమన్నారు. అక్రమ నోట్ ఫైల్‌పై సంతకం చేయలేదనే కారణంతోనే ఆయనను వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికను తన సొంత ఎన్నికగా భావించి రాత్రింబవళ్లు శ్రమించి, విజయానికి కృషి చేసిన వ్యక్తినే, కేవలం సంతకం పెట్టలేదనే నేపంతో కార్యాలయానికి పిలిపించి, సర్పంచ్, ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో కార్యాలయానికి గొళ్లెం వేసి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఉప సర్పంచ్‌ను నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ ఘటనపై తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, పంచాయతీరాజ్ కమిషనర్, వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి విషయాన్ని వివరించినట్లు తెలిపారు. ఇలాంటి కక్షసాధింపు చర్యలు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచుల సంఘాలతో కలిసి అన్ని గ్రామాల ఉప సర్పంచులు జలాల్‌పూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉప సర్పంచ్ సతీష్ కుమార్‌కు న్యాయం జరిగే వరకు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా, సర్పంచ్--ఉప సర్పంచ్‌లు ఇద్దరూ జోడెద్దుల్లా కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, పరస్పర గౌరవాన్ని కాపాడుకుంటూ ప్రజా ప్రయోజనాల కోసం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం జనరల్ సెక్రటరీ, హైకోర్టు అడ్వకేట్ మట్ట శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంగోత్ భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి శివకుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు తిరునగారి రోహిత్ కుమార్, శంషాబాద్ మండల అధ్యక్షుడు నందు, వికారాబాద్ జిల్లా కన్వీనర్ చేపల మహేష్, కో-కన్వీనర్ కాశీం పాషా, పరిగి కో-కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, వివిధ గ్రామాల ఉప సర్పంచులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కవిత టార్గెట్ కేటీఆర్...



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పెను సంచలనం రేగింది. బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం, దాని అనుబంధ సోషల్ మీడియా వైఖరిపై టీఆర్ఎస్ చీఫ్ కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గులాబీ పార్టీ ఖాతాలో ఉన్న రూ.1400 కోట్ల భారీ నిధుల వెనుక క్విడ్ ప్రో కో అవినీతి దాగి ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సొమ్మును తక్షణమే తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ వ్యక్తిగత విమర్శలకు పోలేదని స్పష్టం చేస్తూనే, బీఆర్ఎస్ విధానాలపై విమర్శల పర్వాన్ని ఎక్కుపెట్టారు. తాను మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరుకుంటానంటూ కొందరు పనిగట్టుకుని చేస్తున్న ప్రచారాన్ని కవిత పూర్తిగా ఖండించారు. "నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు" అని ఆమె తేల్చి చెప్పారు. ఒక మహిళ ఒంటరిగా ప్రజాబలంతో ముందుకు సాగుతుంటే ఓర్వలేక, కాంగ్రెస్, బీజేపీలతో చేతులు కలిపి తన ప్రజా పోరాటాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. చివరికి టీఆర్ఎస్ అనే పేరు కూడా తనకు దక్కకుండా చేసేందుకు ఏకంగా ఎన్నికల సంఘానికి వెయ్యికి పైగా ఫిర్యాదులు పంపడం బీఆర్ఎస్ భయాందోళనలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలను టార్గెట్ చేస్తూ కవిత ఘాటు విమర్శలు చేశారు. కాళేశ్వరం అవినీతిలో అనకొండ లాంటి హరీశ్‌రావును బీఆర్ఎస్ ఇంకా ముందు పెట్టడం చూస్తుంటే, ఆ పార్టీ భవిష్యత్తు శూన్యమని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. అలాగే కేటీఆర్ తన మిత్రుడు ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రో కో పద్ధతిలో అక్రమ పర్మిషన్లు ఇచ్చారని, ఇటీవల రూ. 188 కోట్లు వెచ్చించి 'పయనీర్' అనే ఇంగ్లీష్ పేపర్‌ను కొనుగోలు చేశారని ఆరోపించారు. డబ్బు బలంతో మీడియా, సోషల్ మీడియాలను గుప్పిట్లో పెట్టుకుని, తమ వార్తలు బయటకు రాకుండా గుంటనక్కల్లా ఫోన్లు చేయిస్తూ అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జోడెద్దుల్లా పార్టీని నడపాల్సిన వారే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ శ్రేణులు తల్లి, చెల్లె అనే కనీస సభ్యత మరచి ఇష్టానుసారంగా ట్రోలింగ్ చేస్తున్నారంటూ కవిత తీవ్రంగా ఫైర్ అయ్యారు. "సభ్యత మరిచి తిడితే ఊరుకునేందుకు ఇది ఆంధ్రా కాదు, కాళ్లు విరగొట్టి చేతుల్లో పెడతాం బిడ్డా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. మరోవైపు ఫినిక్స్ సంస్థకు రూ. 80 వేల కోట్ల విలువైన భూములను కట్టబెట్టారని, అటవీ శాఖ పెట్టిన కేసులను కూడా పక్కనబెట్టేశారని ఆరోపించారు. అవినీతి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కిటికీలు తెరిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులు తెరిచిందని విమర్శించారు. కేవలం సీఎంపై కోపంతోనే కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయడం లేదని, చిన్న రాళ్ల కట్ట కడితే నీటిని వాడుకోవచ్చని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చిన్న కాంట్రాక్టర్లు, స్కూల్ యాజమాన్యాలు ఎంతో త్యాగం చేశాయని, తాను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా కార్మికులు, ఉద్యమకారుల పక్షాన నిలబడి కొట్లాడానని కవిత గుర్తు చేసుకున్నారు. కానీ వారికి అక్కడ అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పనంగా అప్పగించిన భూములన్నింటిపై ఖచ్చితంగా రివ్యూ జరిపి, అవినీతి సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 20వ తేదీ నుంచి నిరవధిక దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజా అజెండా లేదని తేల్చి చెప్పారు.

# రైతుభరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడి చిత్రపటాలకు పాలాభిషేకం

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం మాటలు కాదు చేతలు చూపిస్తోందన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో రైతులకు సాగు పనుల్లో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావ దేవాన్, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, పథకాన్ని సమ్మయ్య, వెంకీ యాదవ్, ఒరము సమ్మన్న, మున్సిపల్ చైర్మన్ బుర్ర, వైస్ చైర్మన్ అంబాల శీను, పృధ్వి,



కురుమల శీను, టౌన్ ప్రెసిడెంట్ కడారి మాలతి, లక్ష్మి, నసుయ్ ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, అప్పన్ కిషన్, రామ్ చరణ్, ముంజల రవి, పరమేశ్వరి, కిషోర్, అఖిల్, రాజు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పిలుపుతో పరిగిలో విద్యాసంస్థల బంద్

ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం -- జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్



**పరిగి, జూలై 10 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ చేపట్టిన బంద్‌కు మద్దతుగా శుక్రవారం పరిగి మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడిచినా విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాల ఏర్పాటు, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు, ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టుల భర్తీ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరిగి డివిజన్ ఉపాధ్యక్షుడు సమీర్, సహాయ కార్యదర్శి భాను, డివిజన్ కమిటీ సభ్యులు చరణ్, అనిల్, వినయ్, నవీన్, ఆకాష్, రోహిత్, జోష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వద్ద ట్రాఫిక్ నియంత్రించాలి

-తాండూర్ డీఎస్పీకి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్వీ



**తాండూరు జులై 10 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలోని వివిధ పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రత కోసం ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్వి ప్రతినిధుల బృందం తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య ను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పాఠశాలల వద్ద విద్యార్థుల రాకపోకల సమయంలో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఉదయం సాయంత్రం వేళల్లో భారీ వాహనాలను నియంత్రించాలని కోరారు. ముఖ్యంగా ఉదయం 8గంటల 30 నిముషాల నుంచి 9 గంటల30 నిముషాల వరకు, సాయంత్రం 3:55 గంటల నుంచి 5 గంటల వరకు వాహనాలను నిలిపివేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తాండూర్ డిఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ గత వారం రోజుల క్రితమే వాహనాలను నిలిపేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. డీఎస్పీ ని కలిసిన వారిలో బిఆర్ఎస్వి ప్రతినిధులు దత్తు,వినోద్ కుమార్, షాహెబ్, భాను, గణేష్,రాజేష్ కుమార్,రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# ఓటర్ల నమోదు సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

-ఎస్ ఐ ఆర్ సర్వే పై ప్రత్యేక దృష్టి పెట్టిన చైర్పర్సన్

-ఆదర్శ నగర్ పార్క్ వద్ద ఓటర్లకు అందుబాటులో ప్రత్యేక హెల్ప్ డెస్క్

-బిఎల్వోలకు సహకరించాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్రెడ్డి



**తాండూరు జులై 10 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలో కొనసాగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియ పారదర్శకంగా చేయడం తో పాటు మరింతగా వేగవంతం చేయాలని తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి సూచించారు. శుక్రవారం రోజు ఎస్ఐఆర్ నమోదు కార్యక్రమంలో తాండూర్ పట్టణంలోని ఆదర్శనగర్ పార్కు వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లో వద్ద ఓటర్లకు సూచనలు చేయడంతో పాటు నమోదు ప్రక్రియను వేఘవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాను స్థానిక క్షేత్రస్థాయిలో పరిశీలించి వార్డుల వారీగా బిఎల్ఏలు, బిఎల్ఓలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే బిఎల్ఓ,బిఎల్ఏ లతో కలిసి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు. అదేవిదంగా ప్రజల వద్దకే పాలన అనే అంశంతో తాండూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా మున్సిపల్ సిబ్బంది పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఓటర్ల నమోదు కోసం తులసి నగర్, శాంతి నగర్, సాయిపూర్, ఆదర్శ నగర్ కు ప్రజలకు పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ అందరికీ ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్రెడ్డి, బి ఎల్ వోలు, బి ఎల్ ఎ లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతూ పట్టుబడిన 7గురు అరెస్ట్ .

కోటపల్లి నడీ బస్టాండ్ లో పేకాట.

35,570 రూపాయలు స్వాధీనం చేసుకున్నమన్నా టాస్క్ ఫోర్స్ సీఐ అన్వర్ పాషా.



**కోటపల్లి జూలై10(ప్రజా జ్యోతి):** కోటపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏడుగురు వ్యక్తులు వెంకటయ్య,రత్నం,బీమయ్య,మహేష్ అజీమ్,రమేష్,నర్సయ్యా, అను వీరు పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు దాడి చేసి వారిని పట్టుకుని, వారి వద్ద ఉన్న పేకాట కార్డులు, 35,570 రూపాయల నగదు 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నామనీ టాస్కోఫర్స్ సీఐ అన్వర్ పాషా తెలిపారు.

# రైతులందరూ 'హాకా ఆగ్రో' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.






**తలకొండపల్లి జూలై,10 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఆకా సెంటర్ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నేతలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు స్థానికంగానే అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.రైతులకు ఈ ఆకా సెంటర్ అన్ని వేళలా ఉపయోగపడేలా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా హకా సెంటర్ ను ప్రారంభించడానికి హాజరైన ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రామంలో ఓటరు జాబితా డిజిటలైజేషన్,నమోదు,సవరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.తలకొండపల్లి తహసీల్దార్ కె.రమేశ్ కుమార్ తో మాట్లాడి ప్రతి బూతు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే మెదక్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల స్థితిగతులపై ఎంఈవో చాంప్లా నాయక్ తో ఫోన్లో మాట్లాడి ఉపాధ్యాయుల కొరతపై ఆరాతిసి ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎంఈఓ కు ఆదేశాలు జారీ చేశారు.

**గ్రామాలలో 'ఎస్ఐఆర్' ప్రక్రియను వేగవంతం చేయాలి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే పర్యటిస్తూ ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు.ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని,నిర్లక్ష్యం చేయకుండా పేరు నమోదు,మార్పులు,చేర్పులు పూర్తిచేసుకోవాలని సూచించారు.కల్వకుర్తి నియోజకవర్గంలో గురువారం వరకు 13.6 శాతం మేర ప్రక్రియ పూర్తయిందని,వచ్చే పది రోజుల్లో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి బూత్ కూ ఒక ఉపాధ్యాయుడిని సహాయకుడిగా నియమించి డిజిటలైజేషన్ ను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ,ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రమేష్,ఆయా గ్రామాల సర్పంచ్ లు రామ్ లక్ష్మణ్,రాజు,భాగ్యమ్మ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,నాయకులు భగవాన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,కసిరెడ్డి విజేందర్ రెడ్డి,నరేందర్ గౌడ్,అవంచ నర్సింహారెడ్డి,శ్రీశైలం,మెరిగే గోపాల్,రాజేందర్ నాయక్,రేణు రెడ్డి దేవి,రాములు,అజీమ్,కృష్ణ,గ్రామ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీయంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..




**బషీరాబాద్ జూలై 10 ప్రజా జ్యోతి** హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ గోపాల్, వార్డ్ మెంబర్ రవి చౌహాన్, సేని బాయ్, సోని బాయ్, లక్ష్మీ బాయ్, పద్మ బాయ్, గ్రామస్థులు రెడ్యా నాయక్, రాములు, నారాయణ, తులసీరాం, జయ్‌రాం, శంకర్‌తో పాటు పలువురు నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అలాగే స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీయంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..



**బషీరాబాద్ జూలై 10 ప్రజా జ్యోతి** హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బషీరాబాద్ మండలం నంద్యానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ గోపాల్, వార్డ్ మెంబర్ రవి చౌహాన్, సేని బాయ్, సోని బాయ్, లక్ష్మీ బాయ్, పద్మ బాయ్, గ్రామస్థులు రెడ్యా నాయక్, రాములు, నారాయణ, తులసీరాం, జయ్‌రాం, శంకర్‌తో పాటు పలువురు నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అలాగే స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ టి యు సభ్యత్వానికి విశేష స్పందన

సభ్యత్వ నమోదు పత్రాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు
ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం కృషిస్తాం
పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు వినోద్ కుమార్
ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి



**తాండూరు జులై 10 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండల ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ పురుషోత్తం రెడ్డి చెప్పారు.శుక్రవారం నాడు మండలంలోని బెల్కటూర్,కరణ్ కోట్, ఓగిపూర్, వడ్డెర బస్తి, చంద్ర వంచ,చిట్టి ఘణాపూర్,చెన్గెస్ పూర్,కోనాపూర్, ఎల్మ కన్నె, నారాయణ్ పూర్, గౌనూర్, బెగ్గర్స్ కాలనీ,మల్ రెడ్డి పల్లి,ఇందిరానగర్, శంషర్ గంజ్ ,గాంధీ నగర్, సీతారాం పేట్ ,గడి, మాణిక్ నగర్,రాఘవేంద్ర కాలనీ, వీర్ శెట్టి పల్లి పాఠశాలల్లో పి ఆర్ టి యు టిఎస్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పి ఆర్ టి యు సంఘంలో సభ్యత్వ నమోదు ప్రక్రియకు మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సంఘం పత్రికా వర్గ సంపాదకులు బాకారం జైపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ సంతోష్ కుమార్, యాదయ్య,ఐనెల్లి శ్రీనివాస్ మండల కార్యవర్గ సభ్యులు బాలరాజు నర్సింగ్, శాంతు సార్ గారు ఎన్ రమేష్ , రాజేశ్వర్,ప్రాథమిక సభ్యులు శాంతు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు -గ్రామ కార్యదర్శుల శిక్షణ తరగతులు

# సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**బషీరాబాద్ జూలై 10 ప్రజా జ్యోతి** సర్పంచులు గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్పంచుల గ్రామ కార్యదర్శుల శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులు గ్రామ కార్యదర్శులు పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా సమర్థవంతంగా ప్రజలకు చేరువేయలని సూచించారు. గ్రామాలలో పరిశుద్ధం, తాగునీటి, సరఫరా పచ్చదనం, మౌలిక సదుపాలతో కల్పనతో పాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయాలని కోరారు ప్రభుత్వ నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారులు మండల అధికారులు బషీరాబాద్ మండల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందోల్ గ్రామంలో వార్డు సభ్యుల సమావేశం.




**కోటపల్లి జులై 10(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామంలో ఉప సర్పంచ్ తలారి నాగయ్య అధ్యక్షతన శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఉపసర్పంచ్ గ్రామంలోని పలు అంశాల పై మాట్లాడుతూ గ్రామంలో నీ ప్రతి వార్డులో వీధి దీపలు అలాగే శానిటేషన్ త్రాగు నీరు కరెంట్ వంటి ఏమయినా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలనివార్డు సభ్యులకు సూచించారు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు పెండింగులో ఉన్న నెలవారీ జీతాల గురించి చర్చించుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జయరాజ్ వార్డు సభ్యులు ఉమేష్, ప్రభావతి,రాణి,లక్ష్మి అలాగే పంచాయతీ కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారం కొరకు, మాజీ మంత్రి హరీష్ రావుకు వినతి పత్రం అందజేసిన బీ వీ హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు.



**బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** శుక్రవారం హైదరాబాద్ లో, కోకా పేట లోని,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ,ఆర్థిక శాఖా మంత్రి వర్యులు, తన్నీరు హరీష్ రావ్ గారిని అయన నివాసం( క్రిన్స్ విల్లాస్ )లో, మర్యాద పూర్వకంగా కలిసి, పలు వికలాంగుల సమస్యల గురించి వినతి పత్రం అందజేసిన, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు.ఈ సందర్భంగా కావలి నర్సిములు మాట్లాడుతూ, ప్రధానంగా, కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిపెస్టో లో ఇచ్చిన హామీల మేరకు ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పరిపాలన,2 సంవత్సరాల 6 నెలల కాలం దాటిన కూడా ఆసరా పెన్షన్ ల పెంపు, మరియు కొత్త పెన్షన్ లు మంజూరు చెయ్యలేరని మంత్రి హరీష్ రావు దృష్టికీ తీసుకొచ్చారు, అదేవిదంగా ఇందిరమ్మ ఇళ్లల్లో వికలాంగులకు 5 %శాతం రిజర్వేషన్ కల్పించడం లేరని, తెలంగాణ రాష్టంలో సుమారుగా 30 లక్షల మంది వికలాంగులు దుర్భార జీవితాలు గడుపుతున్నారని, ఆసరా పెన్షన్ ల మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు.ముఖ్యంగా నడవలేని వారికి 3 వీలర్ మోటార్ బైక్ లు ఇవ్వడం లేరని,ఆవేదన వ్యక్తం చేశారు.బ్యాంకులతో సంబంధం లేకుండా వికలాంగులకు 10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందించేలా చూడాలని, అదేవిదంగా 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు చెయ్యడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయని, మంత్రి హరీష్ రావు దృష్టికీ తెలిపారు.

# ఎవరు కంజర్ల విజయలక్ష్మి?

ఫౌండేషన్ పేరుతో గ్రామాలలో దూసుకుపోతున్న కంజర్ల విజయలక్ష్మి
చాపకింద నీరుల మహిళలకు చేరువ
యువత ఆకర్షిస్తున్న సేవా కార్యక్రమాలు
రాజకీయమా? సేవ ఫౌండేషన్ మాత్రమేనా?
మహిళలకు శ్రీమంతాలు వస్త్రాలు గిఫ్టులు పంపిణీ
గుండెపోటు వచ్చేవారికి సిపిఆర్ అవగాహన సదస్సు
స్థానిక రాజకీయాల్లో చర్చనీ అంశంగా మారిన కార్యకలాపాలు



**బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** ఎవరు కంచర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ పేరుతో గ్రామాలలో తిరుగుతూ దూసుకుపోతున్న కంజర్ల విజయలక్ష్మి బషీరాబాద్, యలాల్ పెద్దేముల్ మండలంలో గ్రామీణ ప్రాంతంలో మహిళలకు చాప కింద నీరుల చేరువవుతున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం తో పాటు యలాల్, పెద్దేముల్ పరిసర గ్రామాలలో కంచర్ల విజయలక్ష్మి పేరు ఇటీవల విస్తృతంగా వినిపిస్తుంది. ఫౌండేషన్ పేరుతో వివిధ గ్రామాలలో మహిళలు యువతను కలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు శ్రీమంతాలు వస్త్రాలు పంపిణీ, గిఫ్ట్స్, గుండెపోటు వచ్చేవారికి సిపిఆర్ అవగాహన సదస్సులు దేవాలయ కు విరాళాలు, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. మహిళలతో సమావేశంలో యువతతో అవగాహన కార్యక్రమాలు సామాజిక అంశాలపై చర్చలు నిర్వహిస్తున్న ప్రజలకు చేరువవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతంలో ఆమె కార్యకలాపాలు చర్చనీయాంశంగా మారాయి. పొలాలలో మహిళలు పనిచేస్తుంటే అక్కడ నేరుగా వెళ్లి కలవడం నాట్లు వేయడం ఆప్యాయంగా పలకరించడం జరుగుతుంది, కంచర్ల విజయలక్ష్మి లేదా ఆమె ఫౌండేషన్ నుంచి రాజకీయ ప్రవేశం పై ఎలాంటి అధికార ప్రకటన వెలబడలేదు ప్రస్తుతం జరుగుతున్న కార్యకలాపాలపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# భూభారతి- భూసర్వే

డిజిటల్ సర్వేకు గ్రామస్తులు సహకారం అవసరం
నవాంద్గి గ్రామ భూ విస్తీర్ణం 2323 ఎకరాలు
ప్రభుత్వ భూమి 166 ఎకరాలు
నదులను వాగులను పానాధులను చెరువులను కూడా సర్వే
భూభారతి భూ సర్వే అవగాహన సదస్సులో
జిల్లా సర్వే అధికారి మధుసూదన్



**బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** భూభారతి భూ సర్వే డిజిటల్ సర్వే విజయవంతం కావాలంటే గ్రామస్తులందరూ పూర్తి సహకారం అందించాలని వికారాబాద్ జిల్లా సర్వే అధికారి మధుసూదన్ కోరారు శుక్రవారం నవాంద్గి రైతు వేదికలో నవాంద్గి గ్రామ రైతులతో భూభారతి భూ సర్వే అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ నిజం పరిపాల నుంచి ఉన్నటువంటి పహనీలు వంటివి ఉన్నాయి అవి చినిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి పరిస్థితిలకు అనుకూలంగా ప్రభుత్వం భూ సర్వే ఏర్పాటు చేయడం జరిగింది. నవాంద్గి గ్రామం మొత్తం భూ విస్తరణ 2323 ఎకరాలు కాగా అందులో 166 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. ముందుగా భూ సర్వే హద్దులను చేయడం జరుగుతుంది పక్కనున్న భూములవారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. అని అన్నారు. ప్రభుత్వ భూములతో పాటు నదులను వాగులను పానాధులను చెరువులు మరి ఇతర ప్రజా ఉపయోగములను కూడా ఆధునిక డిజిటల్ సాంకేతికతో సర్వే చేసి రికార్డులను కచ్చితంగా రూపొందిస్తామని చెప్పారు. డిజిటల్ సర్వే ద్వారా భూ రికార్డుల్లో పారదర్శకత పెరగడంతో పాటు భూ వివాదాల పరిష్కారం సులభతరం అవుతుందని పేర్కొన్నారు గ్రామస్తులు సర్వే బృందాలకు అవసరమైన సమాచారం అందించి సర్వే సమయంలో సహకరించలని విజ్ఞప్తి చేశారు భూ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూములు రక్షణ భూహక్కుల పరిరక్షణ మరింత సమవర్తనంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాహిదాబేగం, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సర్వేర్ శ్రీహరి, ప్రభాకర్, జ్యోత్స్న, రాజుకులకర్ణ, డైరెక్టర్ హనుమంతు, రెవెన్యూ సిబ్బంది,నవాంద్గి గ్రామం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ వి వి ఫోన్సెకా చతుర్ద వర్ధంతి

50 మంది యువకులతో రక్తదాన శిబిరం
ముఖ్యఅతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్
ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు




**బషీరాబాద్ జులై 10 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం ప్రముఖ వైద్యుడు డాక్టర్ వివి ఫోన్సెకా చతుర్ద వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 50 మంది యువకులు రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వాముఅయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ హాజరై డాక్టర్ వి వి ఫోన్సెకా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రక్తదాతలను అభినందించారు. డాక్టర్ వి వి ఫోన్సెకా శిష్యుడు ,ఆర్.ఎం.పి డాక్టర్ నర్సింలు మాట్లాడుతూ డాక్టర్ వివి ఫోన్సెకా సమాజానికి అందించిన సేవలు వైద్య సేవలు చిరస్మానియామని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చు అని యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అనూఫ్ హనుమంతు, రియాజ్, జనార్దన్ గౌడ్, షేక్ సైబన్, రఘు, రాజేష్, షంషు, మొగులప్ప, రిపోర్టర్స్ సైమన్, నర్సింలు, రామ్ రెడ్డి, నర్సింలు, హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.